ఈనాడు
కడప
మంగళవారం 15 ఆగస్టు 2017 16 పేజీలు

వందేమాతరం.. ప్రతినబూనాలి యువతరం



స్వాతంత్ర్యం వచ్చిందని సంబరాలు చేసుకుందాం..
మహనీయుల త్యాగఫలితం వృథా కాదని చాటుదాం
తెల్లదొరల గుండెల్లో బల్లెమై నిలిచిన వీరత్వం..
ఏడు దశకాల స్వాతంత్ర్యం.. వృథా చేయకు నేస్తం.
ఘనచరితం గల కడప.. సమస్యతో విలవిల్లాడుతోంది ప్రతి గడప
హలధారిని కరవు రక్కసి పట్టిపీడిస్తోంది..
పసిబిడ్డల మొదలు పండుటాకు రోగగ్రస్థమైంది.
పోషకాల లేమి మాతాశిశువులకు శాపమైంది.
స్వచ్ఛాంధ్రప్రదేశ్ సుదూర స్వప్నమైంది..
వ్యసనాల మత్తులో జగత్తు జోగుతోంది..
స్త్రీమూర్తిపై అఘాయిత్యాల పరంపర సాగుతోంది..
పరాయి దేశాల్లో మనోళ్ల రక్షణ గాలిలో దీపమైంది..
జిల్లాగతిని మార్చగా పంద్రాగస్టు రోజున పిడికిలి బిగించు..
అనుకుంటే..మనసుంటే ఊరువాడా మనది..
పథకాలు పరిపూర్ణమైతే పేదరికం పరారు
చైతన్యం ప్రోదిచేస్తే శిరమెక్కిన అవినీతి పరారు
యువరక్తం ప్రతినబూనితే సమస్యలు బలాదూరు
30 లక్షల గళాలతో బలంగా ప్రతినబూనుదాం..
కడపను ప్రగతిబాట పట్టిద్దాం..
వందేమాతరం.. ఇదే త్యాగధనుల ఆశయం

ఈనాడు
కడప డెస్క్

ఎస్పీని వరించిన గ్యాలెంటరీ పతకం



కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లా పోలీసు అధికారి బాబూజీకి 2017 సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం పోలీసు గ్యాలెంటరీ పతకాన్ని ప్రకటించింది. బాబూజీ 2011లో ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. 2012లో శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఓఎస్డీ (ఆపరేషన్స్)గా విశాఖ జిల్లా నర్సీపట్నంలో విధులు నిర్వహించారు. అక్కడ నుంచి కడప జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు. నర్సీపట్నంలో ఉన్నప్పుడు బాబూజీ పోలీసు శాఖకు ఉన్నతంగా సేవలందించారు. సాధారణమైన కుటుంబం నుంచి బాబూజీ ఈ స్థాయికి ఎదిగారు. తండ్రి పశుసంవర్ధశాఖలో పని చేస్తూ ఉద్యోగ విరమణ చేశారు. 2018 జనవరి 26న లేదా ఆగస్టు 15న ఈ అవార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోనున్నారు. విశిష్టమైన అవార్డుకు ఎస్పీ ఎంపిక కావడంపై జిల్లా పోలీసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శాఖ ప్రతిష్ఠ పెంచుతాం : ఎస్పీ : పోలీసు గ్యాలెంటరీ పతకం రావడం చాలా సంతోషంగా ఉంది. పోలీసు శాఖ కీర్తి ప్రతిష్ఠతలు

- మిగతా 7లో

ఓ యోధుడి ఆవేదన!

స్వాతంత్ర్య స్ఫూర్తి తరిగింది.. అవినీతి పెరిగింది..

నాడు లంచమంటే ఎరుగరు.. నేడు చచ్చినా వదలరు

'న్యూస్‌టుడే'తో ఫ్రీడం ఫైటర్ బాలయల్లారెడ్డి



స్వాతంత్ర్య సమర యోధుడు పెదబల్లె బాలయల్లారెడ్డి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు పూర్తయ్యాయి. మంగళవారం అందరూ వేడుకలు జరుపుకొంటున్నాం. ఈ సందర్భంగా అప్పట్లో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న చెన్నూరుకు చెందిన బాలయల్లారెడ్డి తన అంతరంగాన్ని 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు. జిల్లాలో జీవించి ఉన్న కొందరు ఫ్రీడం ఫైటర్లలో ఈయన ఒకరు. ఆయన మనోభావాలు.. ఆయన మాటల్లోనే..

చెన్నూరు, న్యూస్‌టుడే : ఉద్యమం ఉద్ధృతంగా సాగుతున్న సమయంలో నా వయస్సు 18 సంవత్సరాలు. నేను మదనపల్లెలోని

- మిగతా 7లో

ఉట్టిపడిన సంబరం

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జిల్లావ్యాప్తంగా సోమవారం కన్నుల పండువగా జరిగాయి. చిన్నారులు రాధాకృష్ణులు గోపికల వేషధారణలతో అలరించారు. ఊరూరా ఉట్టికొట్టి సంబరాలు చేసుకున్నారు.



రాజంపేటలో..

భూకబ్జాలకు భూతల స్వర్గం!

అక్కెంగుండ్ల, సావిశెట్టిపల్లిలో బినామీల హవా

శాశ్వత నిర్మాణాలు.. ఎస్టేట్‌ల ఏర్పాటు

వందల ఎకరాల్లో ఉద్యానపంటలు.. ఆక్రమణదారుల క్యూ

పొలాల చుట్టూ అక్రమ విద్యుత్తు కంచెలు.. అడవి జంతువుల వేట

అసాంఘిక కలాపాలు.. పట్టింపులేని రెవెన్యూ.. అటవీ వర్గాలు

ఈనాడు ఈటీవీ పరిశీలన

ఈనాడు, కడప

చుట్టూ ఎత్తైన కొండలు.. ఆ కొండలపై కనువిందు చేసే పచ్చదనం.. ప్రకృతి రమణీయతకు అద్దం పట్టేలా చెట్టూపుట్టలు.. ఆ కొండల వెంబడి ఆహ్లాదాన్ని పంచుతున్న దానిమ్మ, మామిడి తోటలు.. ఆ తోటలను చూస్తే ఆనందం కలుగుతున్నా వాటి ఏర్పాటు వెనుక ఉన్న అక్రమం చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. రెవెన్యూశాఖ నిర్లక్ష్యం, అటవీశాఖ నిర్లిప్తతతో సాగిన కబ్జాల పర్వం కనిపిస్తుంది. వందల ఎకరాలు ఒకే కంచె కింద ఉన్నాయి. రికార్డుల్లో ఒకరిపేరు.. వాస్తవంగా అనుభవంలో పెద్దల తీరు ఆక్రమణలు, అక్రమాలకు దర్పణం పడుతున్నాయి. కాశినాయన మండలం అక్కెంగుండ్ల, సావిశెట్టిపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలో ఈ పరిస్థితి నెలకొంది. ఇక్కడ సుమారు 2 వేల ఎకరాలకు పైగా స్వాహా జరిగింది. ఒక్కొక్కరు 100 నుంచి 200 ఎకరాల్లో ఎస్టేట్‌లను తీర్చి దిద్దుతున్నారు. బోర్లు వేసుకున్నారు. విద్యుత్తు లాగారు. భవనాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ ప్రైవేటు సైన్యం పహారా కాస్తోంది. అటవీశాఖ సరిహద్దు రాళ్ల వెంబడే ప్రస్తుతం మట్టి రోడ్డు ఏర్పాటైంది. దీనిపై వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి.

వరుస కడుతున్న కార్లు

ప్రస్తుతం ఈ భూముల్లోకి భారీగా ప్రైవేటు వ్యక్తులు వరుస కడుతున్నారు. నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, కర్నూలు ప్రాంతాల నుంచి రియల్టర్లు ఇక్కడ ప్రత్యక్షమవుతున్నారు. నిత్యం పదుల సంఖ్యలో కార్లు ఇక్కడ హల్‌చల్ చేస్తున్నాయి. బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు చెందిన వ్యక్తుల కదలికలు ప్రస్ఫుటమవుతున్నాయి. ఇందులో కొందరు విలాసాల కోసం ఇక్కడికి వస్తున్నారు. మరికొందరు కబ్జాలకు

- మిగతా 7లో



తోట వద్ద చెరువుకాల్వ ధ్వంసం.. నీళ్లు మళ్లుతున్న దృశ్యం



రెవెన్యూ రికార్డుల్లో కుంటగా ఉన్న స్థలం క్షేత్రస్థాయిలో ఇలా..



చెరువును తలపించేలా నిర్మించిన పంటకుంట

అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

10 తులాల బంగారం, రూ.90 వేల నగదు బూడిదపాలు


బాధితురాలు ఈశ్వరమ్మ

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: అర్ధరాత్రి జరిగిన విద్యుత్తు ప్రమాదంలో ఓ ఇల్లు పూర్తిగా కాలిపోయిన సంఘటన మోరగుడి గ్రామంలోని శ్రీరాములపేటలో చోటుచేసుకుంది. బాధితురాలు ఈశ్వరమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆమె కొడుకు పల్లా వెంకటమునయ్య, కోడలు, మనుమడు, మనుమరాలు చేనేత పని చేసుకొని జీవనం సాగిస్తున్నారు. బోదకొట్టం పైన రేకులు వేశారు. ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులు ఇంటి ముందు వసారాలో పడుకున్నారు. అర్ధరాత్రి ఇంట్లో నుంచి మంటలు రావడాన్ని గమనించారు. వెంటనే లేచి బయటకు వచ్చి పక్కింటి వారిని నిద్రలేపారు. అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయగా.. వారు వచ్చి మంటలు ఆర్పారు. అప్పటికే ఇంట్లో ఉన్న సామగ్రి, వస్తువులు కాలిపోయాయి. రెండు మరమగ్గాలు దగ్ధమయ్యాయి. రూ.90 వేల నగదు, 10 తులాల బంగారం కూడా కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. విద్యుత్తు షార్టు సర్క్యూట్ కావడంవల్ల ఈ ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఈ ప్రమాదంతో జీవనోపాధి కోల్పోయి కట్టుబట్టలతో మిగిలామని బాధితులు వాపోయారు. తమ 16 సంవత్సరాల మనుమరాలి కోసం కష్టపడి సంపాదించిన డబ్బుతో 10 తులాలు బంగారాన్ని కొనుగోలు చేసి పెట్టామని, అలాగే కూడబెట్టుకున్న రూ. 90 వేలు నగదు కూడా బూడిదపాలయిందని ఈశ్వరమ్మ వాపోయారు.


పూర్తిగా కాలిన మరమగ్గాలు

31 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట అటవీ క్షేత్రాధికారి కార్యాలయం పరిధిలోని చింతరాజుపల్లి అడవిలో అక్రమ రవాణాకు సిద్ధం చేసిన 31 ఎర్రచందనం దుంగలను అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో తమిళ కూలీలు ప్రవేశించినట్లు సమాచారం అందుకున్న అటవీ సిబ్బంది ఆదివారం నిఘా పెట్టారు. అడవిలో గాలించి తరలించేందుకు సిద్ధం చేసిన 31 దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు కడప డివిజన్ బాధ్య డీఎఫ్‌వో ఆర్‌డీ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. బ్రిటిష్ బావి ఎగువనున్న బేస్‌క్యాంపు సమీపంలోకి తమిళ కూలీలు చొరబడి చందనం చెట్లను నరికుతున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. తమిళ కూలీలను పట్టుకునేందుకు గాలిస్తున్నామని డీఎఫ్‌వో చెప్పారు.


చింతరాజుపల్లి అటవీ ప్రాంతంలో స్వాధీనం చేసుకున్న దుంగలు

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

ప్రొద్దుటూరు పురపాలక న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు హోమస్‌పేటలో నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. నలుగురు విటులు, నలుగురు నిర్వాహకులను అరెస్టు చేశారు. రూ. 35,150 నగదు, నాలుగు చరవాణులు, 29 కండోమ్‌లను స్వాధీనం చేసుకున్నామని అర్బన్ సీఐ యు.సదాశివయ్య వెల్లడించారు. ఈ విషయమై ఆయన మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హోమస్ పేటలోని ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. దీంతో డీఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్ఐ, పోలీసులతో దాడులు చేశామన్నారు. నలుగురు మహిళలు, ఏడుగురు పురుషులు మమ్మల్ని చూసి పారిపోయే ప్రయత్నం చేశారన్నారు. దీంతో ఈ పదకొండు మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇంటిని సోదా చేయగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు ఆనవాలు స్పష్టమయ్యాయని చెప్పారు. కండోమ్ పొట్లాలు దొరికాయన్నారు. వారి నుంచి రూ. 35,150 నగదు, నాలుగు చరవాణులు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. బింగిమల్ల మునిప్రసాద్(42), దొంతు నరసింహులు(68), భూలక్ష్మీదేవి(40), తిరుమల వరప్రసాద్(23) వివిధ ప్రాంతాల నుంచి మహిళలను తీసుకుని వచ్చి గృహాన్ని నిర్వహిస్తున్నారన్నారు. పుట్టా సిద్ధేశ్వరుడు(25), మోపూరి వేంకటసుబ్బారెడ్డి(23), బండి తేజేశ్వర్‌రెడ్డి(22), పల్లె శ్రీధర్(22) విటులుగా గుర్తించామన్నారు. ముగ్గురు మహిళలను సత్ప్రవర్తన నిమిత్తం పరిశీలన గృహానికి పంపామని వివరించారు.

ఉద్యోగ భద్రత కోరుతూ ఆందోళన

ప్రొద్దుటూరు పురపాలక న్యూస్‌టుడే: స్థానిక తొగటవీర క్షత్రియ కల్యాణ మండపంలో సోమవారం విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఐక్య వేదిక సమావేశం జరిగింది. వేదిక అధ్యక్షుడు నాగరత్నాచారి మాట్లాడుతూ విద్యుత్తు సంస్థలో బిల్లు కలెక్టర్లు, మీటర్ రీడర్లు, లోడింగ్, అన్‌లోడింగు హమాలీలు తదితర కార్మికులు 20 ఏళ్లుగా పని చేస్తున్నారన్నారు. వెట్టి చాకిరి తప్ప ఉద్యోగ భద్రత లేదన్నారు. ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ నెల 16వతేదీన సమ్మెలోకి వెళుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డి.రమేష్, కె.శ్రీనివాసులు, శివయ్య, హరి, మహబూబ్ షరీఫ్, శివప్రసాద్, రామసుబ్బారెడ్డి, సూర్యశేఖర్‌రెడ్డి, గంగాధర్, శ్రీనివాసరావు, ఖాదర్‌బాషా, ఓబులేసు, జాఫర్‌హుస్సేన్, మాధవ్, వేణుగోపాల్, జిలాన్‌బాషా పాల్గొన్నారు.

ముఖపుస్తకం తోడు.. నయవంచన చూడు

- ★ పరిచయాలు పెంచుకుని మహిళల వివాహాల పేరిట మోసం
- ★ కడప, బెంగళూరు, చెన్నై నగరాలలో 10 మందిని మోసగించిన ఘనుడు
- ★ ఎట్టకేలకు రాయచోటి పోలీసులకు పట్టుబడిన నకిలీ ప్రేమికుడు
- ★ పట్టుబడిన వ్యక్తి నెల్లూరు జిల్లా పొదలకూరు వాసి


మహిళలను మోసగిస్తున్న పెంచల వరప్రసాద్(28) గురించి వివరిస్తున్న సీఐ డి.మహేశ్వర్‌రెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: అతడు.. ముఖపుస్తకం(ఫేస్ బుక్)లో చిత్రాలు షేర్ చేసి సరదాగా గడిపే మహిళలతో పరిచయం పెంచుకున్నాడు.. పరిచయం బలపడే కొద్ది ప్రేమలో దించేశాడు.. మంచి ఉద్యోగం చేస్తున్నానంటూ నమ్మించి ఇంటి అవసరాలకు కొంత డబ్బులు ఖాతాలో జమ చేయాలంటూ నమ్మబలికాడు. మోసగాడి మాటలు నమ్మింది ఒకరా ఇద్దరా ఏకంగా పది మందిని ఇలా నమ్మించి అతని అవసరాలు తీరాక ఫేస్‌బుక్‌లో కనిపించకుండా మాయమైన ఓ మోసగాడు ఎట్టకేలకు కడప జిల్లా రాయచోటి పోలీసులకు పట్టుబడ్డాడు. స్థానిక పట్టణ పోలీసు స్టేషన్‌లో సోమవారం సీఐ డి.మహేశ్వర్‌రెడ్డి, ఎస్సై మైనుద్దీన్ ముఖపుస్తకం నకిలీ ప్రేమికుడిని విలేకరుల ఎదుట హాజరుపరిచారు. అతను చేసిన ఆగడాలను వివరించారు. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలోని కాంతూరు గ్రామానికి చెందిన పెంచల వరప్రసాద్(28) అనే వ్యక్తి గుత్తేదారుల దగ్గర పని చేస్తుంటాడన్నారు. ముఖపుస్తకంలో ఎక్కువగా పరిచయాలు పెంచుకుంటూ వచ్చాడని, అందులో మహిళలే అధిక శాతం ఉన్నారన్నారు. పరిచయం తర్వాత ప్రేమిస్తున్నట్లు నమ్మించి వివాహ సమయం కంటే ముందే అత్యవసర కారణం చూపి తన ఖాతాకు డబ్బులు జమ చేయించుకుంటున్నాడని చెప్పారు. రాయచోటికి చెందిన ఓ బాలికను అలాగే నమ్మించి వివాహం చేసుకుంటానని నమ్మబలికి ఆమె నుంచి రూ.70 వేలు వరకు ఖాతాలో జమ చేయించుకున్నాడని వివరించారు. వివాహ విషయం వచ్చే సరికి తప్పించుకునే ప్రయత్నం చేయడంతో ఆమె పోలీసులను ఆశ్రయించిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎట్టకేలకు రాయచోటిలోని నేతాజీ సర్కిల్ వద్ద వరప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ వివరించారు. విచారణలో మరి కొంత మంది మహిళలను ఇలాగే మోసం చేసినట్లు రుజువైందన్నారు. రాయచోటి, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు చెందిన మరో 10 మంది మహిళలను నమ్మించి మోసం చేశారని విచారణలో వెల్లడైందన్నారు. పట్టుబడిన వరప్రసాద్‌పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఆయన వివరించారు. మహిళలు, బాలికలు అంతర్జాలం, ఫేస్‌బుక్, వాట్సప్‌ల ద్వారా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం మంచిది కాదని సీఐ పేర్కొన్నారు. తగు జాగ్రత్తలతోనే మోసాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహం నిలిపివేత

పులివెందుల, న్యూస్‌టుడే: స్థానిక కదిరి రోడ్డులోని నామాలగుండు శివాలయంలో సోమవారం అనంతపురం జిల్లా ఇందుకూర్‌వారిపల్లెకి చెందిన ఓ బాలికను చిత్తూరు జిల్లావాసి బాలచంద్ర అనే వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపిస్తుండగా తెలుసుకున్న రైట్స్ సంస్థ, చైల్డ్‌లైన్ బృందం, పోలీసులు సంయుక్తంగా అడ్డుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆ బాలిక తల్లి, బంధువులకు, అలాగే పెళ్లికొడుకు తల్లిదండ్రులకు ఎస్‌ఐలు రవికుమార్, గోపీనాథ్‌రెడ్డిలు కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ఆ అమ్మాయిని చైల్డ్‌లైన్ సంస్థకు పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా రైట్స్ సంస్థ డైరెక్టర్ త్యాగరాజు మాట్లాడుతూ బాలికకు వివాహం చేస్తున్నారని తమ సంస్థకు చెందిన 1098 నంబర్‌కు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌చేయడంతో నేరుగా తమ సిబ్బంది వివాహవేదిక వద్దకు చేరుకున్నారని చెప్పారు. పోలీసుల సహకారంతో పెళ్లిని అడ్డుకుని బాలిక జీవితాన్ని కాపాడామని ఆయన పేర్కొన్నారు. కడపలోని స్వధార్ హోమ్‌కు బాలికను పంపిస్తున్నామన్నారు. అక్కడ ఆ బాలికకు నాలుగు రోజుల పాటు చైల్డ్‌లైన్ సంస్థ కమిటీ సభ్యులు కౌన్సెలింగ్ ఇచ్చి చదువుకునేలా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ సంస్థ కోఆర్డినేటర్ ప్రసన్న, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యోవేవీలో అవకతవకలకు అధికారులదే బాధ్యత

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయాల పరిధిలోని డిగ్రీ కళాశాలలకు ఇచ్చిన గుర్తింపులపై సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని రాయలసీమ విద్యార్థి వేదిక రాష్ట్ర కన్వీనర్ భాస్కర్, జిల్లా కన్వీనర్ నాగార్జున, యోవేవీ కన్వీనర్ భరత్‌లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు కళాశాలలను తనిఖీ చేసే సమయంలో వాస్తవ నివేదికలు ఇచ్చినా వాటిని బుట్టదాఖలు చేసి అర్హతలేని కళాశాలలకు గుర్తింపు పత్రాలిచ్చారని ఆరోపించారు. కొన్ని కళాశాలలకు అఫిలియేషన్ పత్రాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి సీబీసీఐడీ చేత విచారణ చేయించాలని వారు డిమాండ్ చేశారు.

రాత్రంతా అడవి తల్లి ఒడిలోనే..

క్షేమంగా ఇల్లు చేరిన చిన్నారి హరిత

ముసల్‌రెడ్డిపల్లె(పోరుమామిళ్ల), న్యూస్‌టుడే: మండలంలోని ముసల్‌రెడ్డిపల్లె గ్రామానికి చెందిన చిన్నారి హరిత (7) అదృశ్యమైందని తల్లిదండ్రులు కృష్ణారెడ్డి, తులసమ్మ ఆదివారం రాత్రి పోరుమామిళ్ల పోలీసులకు ఫిర్యాదు చేసిన 24 గంటల్లోనే కేసును పోలీసులు చేధించారు. కృష్ణారెడ్డి తన పొలంలో బోరు వేయించేందుకు చిన్నారితో టెంకాయ కొట్టించి పొలం సమీపంలోనే కూర్చోబెట్టాడు. అనంతరం ఆమెను ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇంటికి వెళ్లేందుకు బయలుదేరింది. మార్గమధ్యలో రెండు దారులు కనిపించడంతో అయోమయానికి గురై అటవీ ప్రాంతం వైపు నడక సాగించింది. పాప కనిపించడంలేదని గమనించిన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. హరిత అటవీ ప్రాంతంలోకి వెళ్లే అవకాశం ఉందని భావించిన పోలీసులు.. స్థానికులతో కలిసి ఆదివారం అర్ధరాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టారు. కడప నుంచి డాగ్‌స్క్వాడ్‌ను కూడా రప్పించారు. స్థానికులు చిన్నారిని గుర్తించే క్రమంలో కేకలు వేయడంతో భయపడిన హరిత పొదల చాటున చేరిందని డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఉదయం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు ముమ్మరం చేశారు. ఇదే క్రమంలో 10గంటల సమయంలో బాలిక ఆచూకీ తెలుసునేందుకు హెలికాప్టర్ సాయం కోరేందుకు డీఎస్పీ కలెక్టర్‌తో మాట్లాడారు. అంతలోనే అటవీ ప్రాంతంలో ఉన్నవారికి ఏడుపు శబ్దం వినిపించడంతో చిన్నారిని గుర్తించారు. పోలీసులు క్షేమంగా బాలికను ఇంటికి చేర్చారు. దోమలు కుట్టడంతో చిన్నారి శరీరంపై దద్దుర్లు వచ్చాయి. రాత్రంతా అడవిలోనే గడిపిన చిన్నారి హరితను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. డాగ్‌స్క్వాడ్, సీఐ హనుమంతనాయక్, ఎస్సై పెద్దఓబన్నను డీఎస్పీ అభినందించారు.



చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

భార్యను కడతేర్చిన భర్త అరెస్టు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: కట్టుకున్న భార్యను కిరాతకంగా నరికి చంపిన కేసులో నిందితుడైన భర్త తోళ్లమడుగు దస్తగిరిని అరెస్టుచేసినట్టు గ్రామీణ సీఐ ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక గ్రామీణ సీఐ కార్యాలయంలో నిందితుడ్ని విలేకర్లకు చూపించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మైలవరం మండలం దొమ్మరనంద్యాల గ్రామానికి చెందిన రమీజా, దస్తగిరి భార్యాభర్తలు. వీరికి కొడుకు, కుమార్తె ఉన్నారు. కుమార్తె గౌసియాకు వివాహం అయింది. కొడుకు ఇర్ఫాన్‌బాషా నంద్యాలలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఇంట్లో భార్యాభర్తలిద్దరే ఉంటున్నారు. దస్తగిరి పనిపాట లేకుండా జులాయిగా తిరిగేవాడని తెలిపారు. ఖర్చులకు డబ్బు ఇవ్వమని భార్య రమీజాను వేధించేవాడని, తరచూ ఆమెతో గొడవ పడేవాడని చెప్పారు. శనివారం రాత్రి కూడా ఇద్దరూ గొడవపడ్డారని, ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున ఇంట్లో పడుకొని ఉన్న భార్యను గొడ్డలితో కిరాతకంగా నరికి చంపాడని పేర్కొన్నారు. నిందితుడు దొమ్మరనంద్యాల ఉన్నత పాఠశాల వద్ద తిరుగుతున్నాడని అందిన సమాచారం మేరకు సోమవారం మధ్యాహ్నం ఎస్సై సునీల్‌కుమార్ తన సిబ్బందితో వెళ్లి అతన్ని పట్టుకున్నారని తెలిపారు.



నిందితుడ్ని చూపుతున్న సీఐ ఉమామహేశ్వరరెడ్డి

పట్టపగలు రూ.2 లక్షల నగదు దోపిడీ

నూలివీడు(గాలివీడు) న్యూస్‌టుడే: పట్టపగలు దొంగలు ఇంట్లో ప్రవేశించి బీరువాలోని రూ.2 లక్షలు నగదు పట్టుకెళ్లిన ఉదంతమిది. ఇది ఎక్కడో మారుమూల పల్లె ప్రాంతం కాదు. గాలివీడు మండలం నూలివీడు పంచాయతీ కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై పార్నపల్లి మంజునాథ, బాధితుడు వడ్డిపల్లి రాంమోహన్‌రెడ్డి కథనం మేరకు.. సోమవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తులు తమ ఇంట్లో చోరీ చేశారని వాపోయారు. చుట్టుపక్కలవారు చూస్తుండగానే తెలిసిన వారిలా ప్రవర్తించి ఇంట్లో ప్రవేశించి దర్జాగా దొంగతనం చేశారు. ఇంట్లోకి కొందరు వ్యక్తులు రావడంతో రాంమోహన్‌రెడ్డి తెలిసిన బంధువులు ఉండవచ్చని అనుమానించలేదు. ఈ నేపథ్యంలో వారు బయటికెళ్లగానే యజమాని ఇంటికి తలుపులు వేసి బయటి ప్రాంతానికి వెళ్లారు. ఈ సమయంలో సదరు వ్యక్తులు చాకచక్యంగా ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో పెట్టిన రూ.2 లక్షల నగదును ఎత్తుకెళ్లారని ఎస్సై వివరించారు. చుట్టుపక్కల వారు కూడా కాసేపటి క్రితమే వచ్చిన వారులే అనుకొని అనుమానించలేదు. ఈలోపు యజమానికి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉండడం, నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులను ఆశ్రయించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేశామని, త్వరలో దొంగలను పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

- అభివృద్ధి కొంతే.. జరగాల్సింది ఎంతో
- పల్లెల్లో నేటికీ మౌలిక వసతుల కరవే
- నిధులు కరిగిపోతున్నాయ్... గ్రామాల్లో అసౌకర్యాలు వెక్కిరిస్తున్నాయ్
- నేడు స్వాతంత్య్ర దినోత్సవం

ఏడు దశాబ్దాల స్వరాజ్యం.. ప్రగతి బాటపట్టని గ్రామీణం!

సురాజ్యమవలేని స్వరాజ్యమెందుకని.. సుఖాన మనలేని వికాసమెందుకని అన్నారు ఓ సినీ కవి. నిజమే ఆధునిక గ్రామీణ భారతావనిలో ఎంతో పురోగతి సాధించాం. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఘనమైన ప్రగతి కనిపిస్తోంది. మౌలిక వసతుల్లో మాత్రం నేటికీ ఆశించిన మేర అభివృద్ధి కరవైంది. దేశానికి స్వాతంత్య్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు దాటినా.. ఆ ఫలాలు పల్లెకు చేరువ కాలేదు. పల్లె సీమల్లో మౌలిక వసతుల కల్పనపై మన పాలకులకు ముందుచూపు కొరవడింది. ఆధునిక యుగంలోనూ గుక్కెడు నీటికి పరుగు తీయాల్సిన దైన్యం. ఇప్పటికీ అరక్షిత జలాలే. తల దాచుకునేందుకు కాసింత నీడ కరవే. ఉద్యోగ భద్రత లేదు. ఉపాధికి భరోసా కల్పించే చేతల్లేవు. కరవు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిక్కులేదు. ఏ రంగం చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లు ఉంది మన పాలనా తీరు. అలాగని నిధులు లేవా అంటే.. ఏటా భారీగా ప్రజాధనం ఖర్చవుతోంది. అవినీతి.. అశ్రితపక్షపాతం కారణంగా అందరికీ అభివృద్ధి అందని ద్రాక్షగానే మిగులుతోంది.

- ఒంటిమిట్ట, న్యూస్‌టుడే

ఇదీ.. మన కడప

జిల్లాలో 2011 గణాంకాల ప్రకారం 7,06,204 కుటుంబాలు ఉంటే 28,82,469 మంది జనాభా ఉంటున్నారు. 790 పంచాయతీలు ఉన్నాయి. అందులో గ్రామీణ గడపలో 4,77,712 కుటుంబాలు ఉండగా 19,03,337 మంది జీవనం సాగిస్తున్నారు. కడప నగరపాలిక, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, రాయచోటి, రాజంపేట, బద్వేలు, మైదుకూరు, ఎర్రగుంట్ల పురపాలికలు ఉంటే.. పట్టణాల్లో 2,28,492 కుటుంబాలు, 9,79,132 మంది జీవిస్తున్నారు. హిందువులు 23,91,231, ముస్లింలు 4,54,108, క్రైస్తవులు 23,281, సిక్కులు 367, బౌద్ధులు 105, జైనులు 751, ఇతరులు 245, మతం తెలియని వారు 12,381 మంది ఉన్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఎస్సీలు 4,65,794, ఎస్టీలు 75,886 మంది ఉన్నారు.

ఆంగ్లేయుల పాలనలో మన జిల్లాలో 116 మంది కలెక్టర్లు పనిచేశారు. స్వాతంత్య్రం వచ్చాక ప్రస్తుత కలెక్టరు టి.బాబూరావునాయుడుతో కలిపి 50 మంది పాలనాధికారులు కలెక్టర్లుగా పనిచేశారని చెప్పాలి.

సురక్షిత జలం.. దుర్లభం



దేశానికి స్వాతంత్య్రం వచ్చి ఏడు దశాబ్దాలు కరిగిపోయింది. జిల్లాలో గ్రామీణ గడపలో 4,451 నివాస ప్రాంతాలు ఉన్నాయి. రక్షిత మంచి నీటి పథకాలు 5,043, బహుళ గ్రామాల విభాగంలో 25 ఉన్నాయి. జాతీయ గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ నిబంధనల ప్రకారం ప్రతి వ్యక్తికి రోజుకి కనీసమంటే 55 లీటర్లు నీరందించాలి. 236 పల్లెల్లో ఒక మనిషి రోజుకి 12 లీటర్లు కూడా ఇవ్వలేని దయనీయం. తీవ్ర వర్షాభావం వెంటాడుతోంది. కరవు కక్షగట్టింది. భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఇప్పటికీ 224 గ్రామాల్లో 1,31,515 మందికి రోజుకు 1,401 ట్రిప్పుల్లో 5,604 కిలోలీటర్ల తాగునీటిని రవాణా చేస్తున్నారు. 123 పల్లెల్లో అద్దె బోర్లను తీసుకుని 27,421 మందికి అందిస్తున్నారు. చాలా పల్లెలను ఫ్లోరైడ్ భూతం భయపెడుతోంది. జవుకులు, ఉప్పుల నీరే గతి. శుద్ధిజలం అందిస్తామన్న పాలకుల హామీలు నీటిమీద రాతలుగా మారాయి. ఊరూరా రూ.లక్షలు వ్యయం చేసి నీళ్లట్యాంకులు నిర్మించినా 30 శాతం నిరుపయోగంగా మారాయి.

నెరవేరని సొంతింటి కల



జిల్లాలో 7,06,204 కుటుంబాలు ఉన్నాయి. అందులో 2004-15 నుంచి ఇప్పటి వరకు 3,19,539 పక్కాగృహాలు మంజూరు చేశారు. రమారమి రూ.1085.38 కోట్లు ఖర్చు చేశారు. నిరుడు ప్రజా సాధికార సర్వే చేపట్టారు. ఇంకా 1,31,262 మందికి సొంత పక్కా ఇళ్లు లేవని గుర్తించారు. బోద కొట్టం, పూరిల్లు, రేకులపాక, గుడిసెల్లో, అద్దె ఇళ్లలో ఉంటున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. వీరిలో ఎంతమంది అర్హులని ఇటీవల క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. కనీసమంటే లక్ష మంది అర్హులు ఉంటారని సీనియర్ అధికారి తెలిపారు. ఇప్పటికే వీరికి ఎన్టీఆర్ గృహ పథకం, గ్రామీణ, పట్టణ పథకాల్లో దశలవారీగా మంజూరు చేయాలని నిర్ణయించారు. సొంత స్థలం ఉండి నిర్మించుకునేందుకు ఆసక్తి చూపే దారిద్ర్యరేఖకు దిగువనున్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

అసంపూర్ణ అక్షరాస్యత



జిల్లాలో 28,82,469 మంది జనాభా ఉంటే 17,16,766 మంది (59.55 శాతం) అక్షరాస్యులు. వీరిలో చదువుకున్న పురుషులు 9,94,699 (57.94), మహిళలు 7,22,067 (42.05 శాతం) మంది ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఇక 11,65,703 మందికి (40.45 శాతం) అక్షరజ్ఞానం లేదు. వీరంతా చదువుకు దూరంగా ఉన్నారు. పురుషులు 4,57,078 మంది, 7,08,625 వనితలు మంది నిరక్షరాస్యులే. వందశాతం అక్షరాస్యత సాధించేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టి రూ.కోట్లు ధారపోస్తున్నా చదువరుల సంఖ్య పెద్దగా పెరగట్లేదు.

పురిట్లోనే చిదిమేస్తున్నారు...



2001లో ఆరేళ్లలోపు చిన్నారులు 3,40,663 మంది ఉన్నారు. 1,74,638 మంది బాలుర, 1,66,025 బాలికలు ఉన్నట్లు నమోదు చేశారు. ప్రతి వెయ్యి అబ్బాయిలకు 951 మంది అమ్మాయిలు ఉండేవారు. అదే దశాబ్దం తర్వాత 2011లో జనాభా గణన జరిగింది. ఈ దఫా చూస్తే జిల్లాలో 3,31,586 మంది పిల్లలు ఉన్నట్లు తేలింది. వారిలో 1,72,902 మంది అబ్బాయిలు కాగా 1,58,684 మంది బాలికలు ఉన్నారు. బాల, బాలికల మధ్య అంతరం ఎక్కువగా ఉంది. వెయ్యి మంది బాలురకు 918 మంది చిట్టితల్లులు ఉన్నట్లు గుర్తించారు. మితిమీరిన భ్రూణహత్యలే ఈ దుస్థితికి కారణం. లింగ నిర్ధరణ చేయడం చట్టరీత్యా నేరమని తెలిసినా ఎవరూ అడ్డుకట్ట వేయడం లేదు. పేదరికం, నిరక్షరాస్యత, ఆర్థిక ఇబ్బందులు, అమ్మాయికి భద్రత కరవైందని, పెళ్లి చేయడం కష్టమని భావించి చాలామంది వారసుడి కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. దాంతో భ్రూణ హత్యల పరంపర నిర్విరామంగా సాగుతోంది.

స్వచ్ఛ సంకల్పం సాకారమయ్యేనా..

సంపూర్ణ పారిశుద్ధ్యం కోసం అటు కేంద్రం స్వచ్ఛభారత్, ఇటు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నినాదాలతో ముందుకెళ్తున్నాయి. ఆ దిశగా వడివడిగా అడుగులేస్తున్నారు. జిల్లాలో 790 పంచాయతీల్లో 4,77,712 కుటుంబాలు ఉన్నాయి. అందులో 2,15,720 మందికి (45.15 శాతం) మరుగుదొడ్లు ఉన్నాయి. 2,61,992 కుటుంబాల్లో (54.85 శాతం) మరుగు వసతి లేదు. ఇన్నేళ్ల భారతావని చరిత్రలో సగం మందికి వ్యక్తిగత మరుగుదొడ్లు అందుబాటులో లేవనే చెప్పాలి. మొన్నటి దాకా పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన లేదు. ఇదివరకు ప్రభుత్వం పేదలకు మంజూరు చేసినా చాలాచోట్ల చేపట్టకుండానే నిధులను మింగేశారు. 2017- 18లో 395 పంచాయతీలను ఎంపిక చేశారు. అందులో 1,41,663 మందికి నిర్మించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇప్పటికే సర్వే కూడా పూర్తయింది. 17 వేలు పూర్తికాగా మరో ఆరు వేలు ప్రగతిలో ఉన్నాయి. ఇంకా 1.20 లక్షలు నిర్మించాల్సి ఉంది.

ఉద్యోగ భరోసా ఏదీ..



జిల్లాలో నిరుద్యోగుల సంఖ్య క్రమేణా పెరుగుతోంది. 3 లక్షల మందికి పైగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. అయినా ఎలాంటి భరోసా లేదు. జిల్లాలో అపారమైన వనరులు ఉన్నాయి. ఉద్యాన ఉత్పత్తుల్లో కడప మేటిగా గుర్తింపు పొందింది. పండ్ల ఆధారిత పరిశ్రమల్లేవు. ఉక్కు పరిశ్రమ ఊసే లేదు. తొలి అడుగు పడినా ఆనక ప్రగతి ముందుకు సాగలేదు. 70 ఏళ్లలో పారిశ్రామికంగా కొంత పురోగతి కనిపించినా ఆశించిన స్థాయిలో లేదనే చెప్పాలి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు 2,227 నెలకొల్పితే రూ.11,042 కోట్లు పెట్టుబడి పెట్టారు. 44,689 మంది ఉపాధి పొందుతున్నారు. ఉన్నత విద్య చదివిన వేలాదిమంది ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు.

అతివలకేదీ అభయం



జిల్లాలో 14,51,777 మంది స్త్రీలు (49.63 శాతం) ఉన్నారు. మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయి. వాటి అమలు మాత్రం అంతంత మాత్రమే. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఆడపడుచులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయి. దాడులు చేస్తున్నారు. అత్యాచారాలు, హత్యలు, వేధింపులకు అడ్డుకట్ట పడటం లేదు. నిత్యం ఎక్కడో ఒక చోట కీచక పర్వం కళ్లకు కడుతూనే ఉంది. అర్ధరాత్రి మహిళ ఒంటరిగా తిరిగినప్పుడే మన దేశానికి నిజమైన స్వాతంత్య్రం వచ్చినట్లు అన్న జాతిపిత మహాత్మాగాంధీ మాటలు ఎన్నడు సాకారం అవుతాయోనని అతివలు ఎదురు చూస్తున్నారు.

ఇప్పటికీ 'దారి'ద్ర్యమేనా..



రహదారుల విస్తరణ, అభివృద్ధి దశదిశలా విస్తరిస్తోంది. మునుపటి కంటే రవాణా వ్యవస్థ ఎంతో మెరుగుపడింది. ఒకటి, రెండు, నాలుగు వరుసల మార్గాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇదే సమయంలో నేటికీ రహదారిలేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. రాజంపేట మండలం ఏకిరిపల్లికి దారి చూపే వారు కరవయ్యారు. ఇలాంటి పల్లెలెన్నో ఉన్నాయి. దెబ్బతిన్న దారులను బాగు చేసేందుకు నిధుల కొరత వెంటాడుతోంది. గతంలో గ్రామీణ ప్రాంతాలకు వెళుతున్న బస్సులను నష్టాల పేరుతో తొలగించారు. చింతరాజుపల్లి, దర్జిపల్లి, ఇబ్రహీంపేట మార్గాల్లో ఒక్క బస్సు నడవలేదు. ఈ మూడు మార్గాల్లో 25 గ్రామాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా చూస్తే చాలాచోట్ల ఇదే పరిస్థితి. గత్యంతరం లేక గ్రామీణులు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇది పిల్లల చదువుపై తీవ్ర ప్రభావం చూపుతోంది.



స్వాతంత్య్ర సమరయోధుల పేర్లు ఉన్న ఫలకం

స్వాతంత్య్ర సమరయోధుల గుర్తుగా ఫలకం

మీకు తెలుసా?

పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే : పులివెందులలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద స్వాతంత్య్ర సమరయోధుల గుర్తుగా ఫలకం ఉంది. అప్పట్లో పులివెందుల పంచాయతీ సమితి పరిధిలో ఉన్న 34 మంది సమరయోధుల పేర్లు ఈ స్థూపంపై ఉన్నాయి. స్వాతంత్య్రం సిద్ధించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అప్పట్లో దీనిని ఏర్పాటు చేసినట్లు కొందరు చెబుతున్నారు. స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో సమరయోధులు తమ దేశం అభివృద్ధి కోసం నిబద్ధతతో కట్టుబడి భారతదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడతామని ప్రతిన పూననిట్లు కూడా ఫలకంలో ఉంది. స్వాతంత్య్ర పోరాటంలో పులివెందుల నియోజకవర్గం నుంచి వీరు భారత ప్రభుత్వం ద్వారా వీరు ఎంపికయినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత వీరికి తామ్రపత్రం, పింఛను, ప్రభుత్వ భూమి కేటాయింపు మొదలైన వాటిని అందించి ఘనంగా సత్కరించారు. ఆరవేటి నరసయ్యశెట్టి, సారెడ్డి చిన్న ఓబుళరెడ్డి, రామిరెడ్డి చిన్నగంగిరెడ్డి, కె.నారాయణరెడ్డి, చవ్వా నారాయణరెడ్డి, డి.రామకృష్ణారెడ్డి, ఆర్.శీతారామయ్య, వై.బి.కొండారెడ్డి, చప్పిడి వెంకట నాగిరెడ్డి, మేరు నాగిశెట్టి వేముల, నల్లబల్లి గంగిరెడ్డి, పిల్లా వెంకటరామిరెడ్డి, బండి వెంకటరామిరెడ్డి, చవ్వా రామిరెడ్డి, శింగం శివారెడ్డి, చాగలి నాగిరెడ్డి, తుమ్మలపల్లి పగడాలరెడ్డి, రాచమల్లు అంకాల్‌రెడ్డి, చవ్వా బాలిరెడ్డి, పెద్ద గంగిరెడ్డి, అలవలపాటి వీరారెడ్డి, ఒడ్డిరెడ్డి సుబ్బారెడ్డి, సుంకు రామసుబ్బయ్య, డి.వి.సుబ్బారెడ్డి, తుమలూరు వెంకటకొండారెడ్డి, ఎస్.వెంకటరెడ్డి, టి.పెద్దసుబ్బిరెడ్డి, కానాల గంగిరెడ్డి, ఎం.నరసింహులు, కె.రామిరెడ్డి, ఎ.పెద్దవీరారెడ్డి, సారెడ్డి అశ్వత్థరెడ్డి, వి.సుబ్బిరెడ్డి, కె.బాలిరెడ్డిల పేర్లు ఫలకంపై ఉన్నాయి.

34 మందికి కారుణ్య నియామకాలు

రేపటి నుంచి కర్నూలులో శిక్షణ

చిన్నచౌకు(కడప), న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా 34 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఆర్టీసీలో శ్రామిక్ ఉద్యోగాలు ఇచ్చారు. వీరందరూ బుధవారం శిక్షణ నిమిత్తం కర్నూలు బయలుదేరి వెళ్తారు. ఆర్టీసీ జోనల్ కళాశాలలో వారికి శిక్షణ ఉంటుంది. అక్కడ ఆరునెలల పాటు శిక్షణ అనంతరం వారికి డిపోల్లో కేటాయిస్తారు. ఏళ్లతరబడి నుంచి ఎదురు చూస్తున్న వీరిందరికి ఇంత కాలానికి ఉద్యోగాలు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 34 మంది అభ్యర్థుల తల్లిదండ్రులు ఆర్టీసీలో వివిధ విభాగాల్లో పనిచేస్తూ వివిధ కారణాలతో మృతి చెందారు. ప్రస్తుతం వారి పిల్లలకు కారుణ్య నియామకాల ద్వారా శ్రామిక్ ఉద్యోగాలు ఇచ్చారు.

రైల్వేకోడూరు

పాముకాటుతో మహిళ మృతి

పుల్లంపేట : మండల పరిధిలోని గొల్లపల్లె ఎస్సీకాలనీకి చెందిన నెల్లేపల్లె చంద్రకళ(29) పాముకాటుతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని రంగంపల్లె పంచాయతీ గొల్లపల్లె ఎస్సీకాలనీకి చెందిన శేఖర్ భార్య చంద్రకళను ఈ నెల 10న ఇంటి వద్ద ఉండగా పాటు కాటు వేసింది. దీంతో కుటుంబసభ్యులు వైద్యం నిమిత్తం తిరుపతి స్విమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

బలిజల అభివృద్ధికి కృషి



హాజరైన బలిజ సంఘం నాయకులు

పెనగలూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బలిజల అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ తెదేపా మండల బాధ్యుడు, బలిజ సంఘం అధ్యక్షుడు నగరి సుబ్బరాయుడు పేర్కొన్నారు. సోమవారం ఇక్కడ బలిజ సంఘ సభ్యులు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం బలిజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకురావాలన్నారు. బలిజలకు అన్యాయం జరగకుండా పోరాడి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. నారాయణనెల్లూరు సర్పంచి పిచ్చయ్య, నాగరాజు, నాగినేగి మురళీ, సానేపల్లి చలపతి, ఎన్‌ఆర్‌పురం సుబ్బరాయుడు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక: బలిజ సంఘం అధ్యక్షుడిగా నగిరి సుబ్బరాయుడు, ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి సుబ్బరాయుడు, కోశాధికారిగా సానేపల్లి చలపతి, కోశాధికారిగా కానాల శంకరయ్య, గౌరవ అధ్యక్షులుగా కొత్త బాలకృష్ణ, జిలకర సుబ్బయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు.

తల్లి ఆచూకీ లభ్యం.. కుమార్తెకు అప్పగింత



వెంకటసుబ్బమ్మను ఆమె కుమార్తె శ్రావణికి అప్పగిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: తనను ఇరుగుపొరుగు వారు కుష్టువ్యాధి ఉందంటూ అవహేళన చేస్తుండడంతో ఈనెల 2న ఇల్లు వదలి వెళ్లిపోయిన పులగంటి వెంకటసుబ్బమ్మ ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు.. పగడాలపల్లెలో నివసిస్తున్న వెంకటసుబ్బమ్మకు ఏదో అనారోగ్యంగా ఉంది. కుటుంబసభ్యులు కూడా సరిగా పట్టించుకోకపోవడంతో ఆమె ఇంటినుంచి వెళ్లిపోయింది. తిరుమల కొండపై తిరుగుతుండగా ఆమెకు తెలిసిన బంధువులుద్వారా సమాచారం తెలిసిందని ఆయన చెప్పారు. దీంతో తమ సిబ్బందినిపంపి ఆమెను క్షేమంగా ఇక్కడికి తీసుకువచ్చామన్నారు. ఆమె కుమార్తె శ్రావణిని పిలిపించి అప్పగించారు.

క్రీడలతో దేహదారుఢ్యం

క్రిష్ణంపల్లె(పుల్లంపేట), న్యూస్‌టుడే: క్రీడలతోనే దేహదారుఢ్యమని క్రిష్ణంపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం స్థానికుల సహకారంతో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు సహకారం అందించినపుడే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్నారు. విద్యార్థులకు, కబడ్డీ, పరుగు పందెం, దూరం దుముకుట తదితర పోటీలను నిర్వహించారు. గెలుపుపొందిన వారికి మంగళవారం జరిగే స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో బహుమతులను అందిస్తామన్నారు. కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని మాధవి, పాఠశాల అధ్యక్షురాలు దుర్గమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

రాధామాధవునికి జన నీరాజనాలు



రైల్వేకోడూరు : పాఠశాలల్లో చిన్నికృష్ణుల సందడి



రైల్వేకోడూరు : సప్తాశ్వరథంపై భాగవతోత్తముడు



పెనగలూరు : ఊరేగింపులో వేణుగోపాలుడు, సత్యభామ, రుక్మిణీ ఉత్సవ విగ్రహాలు



పుల్లంపేట : కొలువుదీరిన శ్రీకృష్ణుడు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే : భాగవత, మహాభారత ఘట్టాలతో మానవ జీవితాలకు దిశానిర్దేశం చేసిన వేణుమాధవుడు శ్రీకృష్ణపరమాత్ముడు. గీతోపదేశం ద్వారా సర్వం తానేనన్న అభయాన్నిచ్చిన భాగవతోత్తముడు. ఆయన జన్మాష్టమిని పురస్కరించుకుని సోమవారం పట్టణంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. బలిజవీధిలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయం కమిటీ అధ్యక్షుడు సుగవాసి మల్లిఖార్జున ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణునికి గ్రామోత్సవం చేశారు. సప్తాశ్వరథంపై వేంచేసిన భగవానుడికి మహిళలు, భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉభయదాతగా సోడిశెట్టి మణి వ్యవహరించారు. తిరుమల తిరుపతి దేవాస్థానం, సమరసత సేవాసమితి రైల్వేకోడూరు అధ్యక్షుడు తోట లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేపట్టారు. భక్త భజనబృందం సభ్యులు అదనుకోట నరసింహులు, వెంకటరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి ప్రత్యేకతపై భజన చేశారు.

పాఠశాలల్లో.. : పట్టణంలోని అక్షర కాన్సెప్ట్ స్కూల్, విక్టరీ ఉన్నత పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ పాఠశాలల కరస్పాండెంట్ నరసింహారెడ్డి, ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి నేతృత్వంలో జరిగిన కార్యక్రమాల్లో చిన్నారులు రాధాకృష్ణులు, గోపికల వేషధారణలతో అలరించారు. భగవానుడి లీలా విశేషాలను తెలియజేసేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పుల్లంపేట : మండల పరిధిలో కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం పలు ఆలయాల్లో కృష్ణుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లోని కృష్ణభగవానున్ని చక్కగా అలంకరించి భక్తుల దర్శనార్థమై ఉంచారు. పుత్తనవారిపల్లె, కొత్తపేట, సీతారాంపేట, పుల్లంపేట, బావికాడపల్లె తదితర గ్రామాల్లో శ్రీకృష్ణ మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి అఖండభజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు తెలిపారు. పలుగ్రామాల్లో చిన్నారులకు కృష్ణుని వేషధారణాలతో అందరిని ఆకట్టుకున్నారు.

చిట్వేలి : కృష్ణాష్టమి వేడుకలు సోమవారం నుంచి చిట్వేలి మండలం చిల్లావాండ్లపల్లెలో వెలసిన శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు గణపతిపూజ, స్వస్తివాచనం, అంకురార్పణ, ధ్వజారోహణం, సుదర్శనహోమం, నీరాజన మంత్ర పుష్పంతో కృష్ణాష్టమి వేడుకలు మొదలవుతాయని, రాత్రి అన్నదాన కార్యక్రమం అనంతరం సంప్రదాయ చెక్కభజన ఉంటుందన్నారు. మంగళవారం ఉదయం ప్రాతఃకాల పూజ, స్వామివారికి అభిషేకం 10 గంటలకు రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామికి కల్యాణమహోత్సవం వైభవంగా జరుగుతుంది. అన్నదానం అనంతరం సాయంత్రం 4 గంటల నుంచి గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వేణుగోపాలస్వామి వారి ఆశీస్సుల కోసం విచ్చేసిన భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించనున్నట్లు వివరించారు.

చక్రంపేట(పెనగలూరు) : మండల పరిధిలోని శ్రీ సాయివికాస్ ఆంగ్ల పాఠశాలలోని బాలబాలికలు కృష్ణాష్టమి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సోమవారం మధ్యాహ్నం తుడు చెంచు సుబ్బనరసయ్య మంత్రోచ్ఛరణలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. వేణుగోపాల స్వామి, సత్యభామ, రుక్మిణీ ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధులలో వైభవంగా ఊరేగింపు చేశారు. సాయంకాలం ఉట్టికొట్టే కార్యక్రమంలో యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉట్టి కొట్టిన యువకుడికి నగదు ప్రోత్సాహ బహుమతిని ఆలయ ఛైర్మన్ శ్యామా కృష్ణమనాయుడు అందించారు. గ్రామంలో యువకులు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులలో బాలురు శ్రీకృష్ణుని వేషంలో, బాలికలు గోపిక వేషాలలో చిన్నారులు ప్రత్యేక అలంకరణలో ఆకర్షించారు. శ్రీకృష్ణుని, గోపికల ఆగడాలతో పాఠశాల దద్దరిల్లిపోయింది. పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కృష్ణుడు కుండలోని వెన్న దొంగతనం చేసే సన్నివేశం అందరిని ఆకట్టుకుంది. కృష్ణుడు గోపికలతో చేసే సరదాలు పాటల రూపంలో బాలికలు నృత్య ప్రదర్శనలు చేశారు. తమ పిల్లలు కృష్ణులు, గోపికల వేషాలలో నృత్య ప్రదర్శలు చేస్తున్నప్పుడు తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. యాజమాన్యం తిరుమల రెడ్డయ్య నాయుడు, మురళీ నాయుడు పాల్గొన్నారు.





రైల్వేకోడూరు గ్రామీణ : హాజరైన భక్తులు.. కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

పెనగలూరు : మండల పరిధిలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పెనగలూరులో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రజలు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి కుందవరపు రామలింగయ్య స్వామి, గ్రామ పురోహితుడు ...

ఉట్టి కొట్టేందుకు చిన్నారులు చాలా మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇదే విధంగా మంగంపేట, చిన్నఓరంపాడు, పెద్దఓరంపాడు, ఓబులవారిపల్లె ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్బిగారి వేణుగోపాల్‌స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సోమవారం శ్రీరిషి పాఠశాలలో చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. శ్రీకృష్ణ, బాలగోపాల, రుక్మిణీ, రాధ, వేషధారణ పోటీలు నిర్వహించారు. అదేవిధంగా ముక్కావారిపల్లె, మక్కాఉన్నత పాఠశాల, శ్రీవాణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని ప్రత్యేక వేడుకలను నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్లు రాజశేఖర్, సత్యకుమార్, టి.యువరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైసూరువారిపల్లె(రైల్వేకోడూరు గ్రామీణ) : మండల పరిధిలోని మైసూరువారిపల్లె పంచాయతీలోని ప్రైవేటు మామిడికాయల యార్డు సమీపంలోని గుంజనేరు ఒడ్డున వెలసిన వేణుగోపాలస్వామి దేవస్థానంలో సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. వేకువజాము నుంచి స్వామివారికి వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీఎత్తున భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు.

పుల్లంపేట : కృష్ణాష్టమిని పురస్కరించుకొని కృష్ణపరమాత్ముని గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక భద్రావతి సమేత భావనారుషి ఆలయంలో కృష్ణభగవానుని ఉత్సవ విగ్రహానికి తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించి చక్కగా అలంకరించి రథంపై ఉంచి ఊరేగించారు. అలాగే సీతారాంపేట గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారని పేర్కొన్నారు.



ఓబులవారిపల్లె : శ్రీకృష్ణ,గోపికల వేషాల్లోచిన్నారులు



పుల్లంపేట : ఉట్టికొట్టడంలో నిమగ్నమైన యువకులు



పెనగలూరు : వెన్నదొంగతో గోపికల సరదాలు

రైల్వేకోడూరు

నేడు ఏపీఎండీసీ ఎండీ రాక

మంగంపేట(ఓబులవారిపల్లె) : మంగంపేటలో మంగళవారం జరగనున్న 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఏపీఎండీసీ ఎండీ వెంకటయ్యచౌదరి హాజరవుతున్నట్లు జనరల్‌మేనేజర్ కేదార్‌నాథ్‌రెడ్డి తెలిపారు. కార్యాలయం వద్ద మువ్వన్నెల జెండాను ఎగరవేస్తారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన పాఠశాల వేడుకలో పాల్గొంటారని, మంగంపేటలో మైనింగ్, డంపింగ్, కొత్తగా ఏర్పాటు చేసి ఆసుపత్రి, పంచాయతీ భవనాను పరిశీలిస్తారన్నారు.

17న రైతుసేవలో రెవెన్యూసదస్సు

చియ్యవరం(రైల్వేకోడూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : రైల్వేకోడూరు మండల లోని చియ్యవరంలో ఈ నెల 17న రైతుసేవలో రెవెన్యూసదస్సు నిర్వహిస్తున్నట్లు వీఆర్వో భుజంగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం గ్రామంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించామన్నారు. ఈ నెల 17న గ్రామంలో భూసమస్యలపై రెవెన్యూసదస్సు నిర్వహిస్తామని, అక్కడే సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం



మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు కేకే చౌదరి


చిట్వేలి, న్యూస్‌టుడే: ఆవిర్భావం నుంచి కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని మండల తెదేపా పార్టీ అధ్యక్షుడు కస్తూరి కోటేశ్వరచౌదరి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు-బలహీన వర్గాల ప్రజల నుంచి నాయకులను తయారు చేసిన పార్టీ తెదేపా అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి స్థానిక సర్పంచుల, కార్యకర్తలు కృషిచేయాలని నియోజకవర్గ బాధ్యులు కస్తూరి విశ్వనాథ నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తామన్నారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవికుమార్‌రాజు పార్టీ వెన్నుదన్నుగా ఉన్న కార్యకర్తల కోసం పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తించాలని సూచించారు. మండల లీగల్ సెల్ నాయకుడు నాయుని బాలాజీ మాట్లాడుతూ నూతన రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి ఆంధ్రరాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించి దక్షత, దార్శనికత కలిగిన చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేశారన్నారు. జన్మభూమి కమిటీ సభ్యుడు గూడూరు నాగరాజు, రాజశేఖర్‌నాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో మండల నాయకుడు వీరాంజనరాజు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవికుమార్‌రాజు, ప్రధాన కార్యదర్శి గెరిగ నాగయ్యయాదవ్, పెంచల్‌రెడ్డి, మనోహర్‌బాబు, గూడూరు నాగరాజు, వెంకటేశ్వరరాజు, చిన్నారాయల్, అనంతయ్యయాదవ్, రామచంద్రయ్య యాదవ్, అద్భుత్‌కుమార్, నాగేశ్వరరాజు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలతో సమావేశానికి హాజరుకావాలి

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ప్రజల సమస్యలతో మండల తెదేపా సమావేశానికి నాయకులందరూ హాజరు కావాలని మండల తెదేపా అధ్యక్షుడు వెంకటరమణ నాయుడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో ఆయన సమావేశమైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం జరిగే పార్టీ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు తరలి రావాలన్నారు. ఆయా గ్రామాల్లో సమస్యలను సమావేశంలో చర్చించాలన్నారు. మండల తెదేపా యూత్ అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు హుస్సేన్‌బాషా, మాజీ తెదేపా అధ్యక్షుడు నారాయణనాయుడు పాల్గొన్నారు.

విద్యుత్తు ప్రమాదాలు నివారించాలి

రాఘవరాజుపురం(రైల్వేకోడూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : పొలాల్లో జరిగే విద్యుత్తు ప్రమాదాలను పూర్తిగా అరికట్టాలని విద్యుత్తు శాఖ ఎస్ఈ ఎం.శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని రాఘవరాజుపురంలోని విద్యుత్తు ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో విద్యుత్తు ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వ ప్రయత్నంలో భాగంగా కొన్ని సలహాలు, సూచనలు ఇచ్చామన్నారు. నాసిరకమైన సర్వీసు తీగలు ఇంటికి వాడితే అవి తెగిపోతాయన్నారు. అలాగే లైనుకు కొక్కెం వేయడం ద్వారా తీగలు తెగిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. నియంత్రికలకు ఫ్యూజులు పోయినప్పుడు సొంతంగా వేయడం లాంటివి చేయవద్దని, సిబ్బందికి తెలిపి వారితో మరమ్మతులు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం సామాజిక బాధ్యతలో భాగంగా వ్యవసాయానికి విద్యుత్తును ఉచితంగా ఇస్తోందని, అలాగని ఇంటికి ఉచితంగా ఎలా ఇస్తామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈ యోగానంద్, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యుత్తు శాఖ ఎస్ఈ శివప్రసాద్‌రెడ్డి

నేటి నుంచి కడప హౌస్





కడప హౌస్ ఇదే.. సమావేశ మందిరం

- హైదరాబాద్ హౌస్ తరహాలో తయారీ
- జిల్లా ప్రాశస్త్యంతో కూడిన సమాచారంతో ఏర్పాటు
- వీవీఐపీలకు విడిదిగా కేటాయింపు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : కడప కలెక్టర్ బంగళా ఇక కడప హౌస్‌గా మారనుంది. వందేళ్లుగా వందలాదిమంది కలెక్టర్లకు ఆశ్రయాన్నిచ్చిన ఆ భవనం వీవీఐపీలకు విడిది కేంద్రంగా మారనుంది. బ్రిటీష్ కాలంలో రూపుదిద్దుకున్న కలెక్టర్ బంగళా ఇప్పటికీ చెక్కు చెదరలేదు. కడప జిల్లా వాసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో జిల్లాకు కొత్త కలెక్టరేట్, కొత్త కలెక్టర్ బంగళా మంజూరు చేశారు. తర్వాత సీఎం చంద్రబాబు ఆ భవనాల్ని ప్రారంభించారు. పాత కలెక్టర్ బంగళా రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంది. ప్రస్తుత కలెక్టర్ బాబూరావు ఆ భవనంపై దృష్టిసారించి 'కడప హౌస్'గా మార్చు చేసేందుకు శ్రీకారం చుట్టారు. మూడు రోజులుగా ఆ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కడప హౌస్‌లో ఏమేమి ఉండాలో కలెక్టరేట్ అధికారులు నిర్ణయించారు. పాత కలెక్టరేట్‌లోని పలు నమూనాలను ఇందులో పొందుపరుస్తున్నారు. పాత కలెక్టర్‌ల పేర్లతో కూడిన ఫలకాలు, పురాతన వస్తువులు, చారిత్రాత్మక కట్టడాలకు సంబంధించి దృశ్యాలు, చిత్రలేఖలు, చరిత్రకు సంబంధించిన పుస్తకాలను ఉంచేలా చూస్తున్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆ రోజు సాయంత్రం కడప హౌస్‌లో ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. ముఖ్య అధికారుల సమావేశాలు కూడా నిర్వహించే ఆలోచనలో యంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది.

వీవీఐపీలకు విడిది కేంద్రంగా... కడప జిల్లా పర్యటనకు వచ్చే వీవీఐపీలకు విడిది కేంద్రంగా కూడా కడప హౌస్‌ను ఉపయోగించనున్నారు. ఇందుకోసం మొదటి అంతస్థులో ప్రత్యేక డబుల్ బెడ్ రూం ఏర్పాటు చేశారు. పిల్లల కోసం లివింగ్ రూం, స్టడీ రూం, డైనింగ్‌హాల్, లివింగ్ రూం వంటివి తీర్చిదిద్దుతున్నారు. కింది అంతస్థుల్లో పెద్దహాలును సమావేశ మందిరంగా నిర్ణయించారు. ఇక్కడే ఆగస్టు 15న జిల్లా అధికారులకు తేనీటి విందు ఇవ్వనున్నారు. భవనం చుట్టూ పూలమొక్కలు ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ హౌస్‌లాగా కడప హౌస్‌ను తీర్చిదిద్దే పనులు మంగళవారానికి పూర్తి చేసేందుకు శ్రద్ధ చూపుతున్నారు.



దగ్ధమవుతున్న కారు

కారు దగ్ధం

వనిపెంట(మైదుకూరు), న్యూస్‌టుడే : నడుస్తున్న కారులో మంటలు చెలరేగి భస్మీపటలమైంది. సోమవారం మైదుకూరు మండలం వనిపెంట సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. కర్నూలు జిల్లా నంద్యాలకు చెందిన వ్యక్తి తల్లిదండ్రులు, భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి కారులో బ్రహ్మంగారి మఠం వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఇంజిన్‌లో పొగలు రావడంతో గుర్తించిన వ్యక్తి కారును పక్కన నిలిపి పరిశీలించేందుకు బ్యానెట్ ఎత్తడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారులో కూర్చున్న వారు కిందికి పక్కకు పరుగులు తీశారు. అనంతరం ఆటోలో మైదుకూరుకు వెళ్లారు. స్థానికులు అందించిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. కారు పూర్తిగా దగ్ధమైంది. పోలీసులకు ఫిర్యాదు అందలేదు. ప్రమాద సమాచారం తెలుసుకున్న ఎస్సై రామకృష్ణ సంఘటనా స్థలం చేరుకుని కాలిపోయిన కారును పరిశీలించారు. కారు యజమానితో పాటు ప్రమాదానికి గల కారణలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

వైకాపా బలోపేతానికి సమష్టి కృషి అవసరం



నేతలను కలసిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి

వేంపల్లె, న్యూస్‌టుడే: వైకాపా బలోపేతానికి సమష్టి కృషి అవసరమని మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి అన్నారు. సోమవారం ఆయన వేంపల్లెకు వచ్చారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు షబ్బీర్‌వలి, మండల వైకాపా కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, ఇతర నేతలను కలిశారు. అనంతరం ఇక్కడి పులివెందుల రోడ్డులోని జీటీ కల్యాణ మండపంలో జరిగిన పఠాన్ ఖాదర్‌బాషా(కె.కె) కుమారుడు అబ్దుల్ రౌఫ్ వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మండల వైకాపా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మునీర్, మైనార్టీ నేతలు బీఎస్ షేక్షావలి, మాలమహానాడు అధ్యక్షుడు కమతం రాజా, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

319 మంది ఉద్యోగులకు అవార్డులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ శాఖల్లో విశిష్ట సేవలందించిన 319 మంది అధికారులు, ఉద్యోగులకు నేడు అవార్డులు అందుకోనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో జరిగే వేడుకల్లో ఈ ఉద్యోగులకు మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రశంసాపత్రాలు అందివ్వనున్నారు. అంతేగాకుండా సుమారు రూ.149 కోట్ల మేర వివిధ శాఖల నుంచి ఆస్తులను పంపిణీ చేయనున్నారు.

కడప హౌస్‌ను పరిశీలించిన కలెక్టర్: జిల్లాలో నూతనంగా ప్రవేశపెడుతున్న కడప హౌస్‌ను సోమవారం సాయంత్రం కలెక్టర్ బాబూరావు నాయుడు పరిశీలించారు. మంగళవారం ప్రారంభించనున్న నేపథ్యంలో పనుల పరిశీలన, భవనంలోని గదులను ఆసాంతం పరిశీలించారు. చిన్న చిన్న సలహాలను సంబంధిత సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట జడ్పీ డిప్యూటీ సీఈవో ఖాదర్‌బాషా, బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు యోవేవి పూర్వ విద్యార్థిని



కడప(విద్య), న్యూస్‌టుడే: న్యూయార్క్‌లో జరిగే అంతర్జాతీయ సదస్సుకు యోగివేమన విశ్వవిద్యాలయ పూర్వపు విద్యార్థిని కనకవేటి **విష్ణుప్రియ** హాజరుకానున్నారు. 2011లో యోవేవి నుంచి బంగారు పతకాన్ని పొందిన ఆమె ప్రస్తుతం ఐఐటీ మద్రాసులో పీహెచ్‌డీ చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు న్యూయార్క్‌లోని కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ ల్యాబరేటరీలో జరిగే అంతర్జాతీయ సదస్సులో ఆమె పాల్గొననున్నారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావు కూతురు విష్ణుప్రియ.

మీ ఇంటికి మేం భద్రత కల్పిస్తాం

లాక్‌డ్ హౌస్ మానిటరింగ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోండి: డీఎస్పీ

కడప(నేరవార్తలు), న్యూస్‌టుడే: ఇంటికి తాళం వేసి ఊళ్లకు వెళ్తే చోరీలు జరుగుతాయనే భయాన్ని ఇక వీడండి. . మీ ఇంటిని కాపాడేందుకు మేమున్నామంటూ కడప డీఎస్పీ మాసూంబాషా భరోసా ఇచ్చారు. పోలీసు శాఖ కొత్తగా ప్రవేశపెట్టిన లాక్‌డ్ హౌస్ మానిటరింగ్ విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వాహనం ద్వారా ప్రచారం కల్పిస్తున్నారు. అందులో భాగంగా ప్రచార వాహనాన్ని సోమవారం కడప డీఎస్పీ తన కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ ఉన్న వారు ఏపీ పోలీసు అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. తొలుత మీరు ఏ ఠాణా పరిధిలో ఉంటే ఆ ఠాణాలో స్మార్ట్ ఫోన్ ద్వారానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మీరు ఊళ్లకు వెళ్తే ఎన్నిరోజులు వెళ్తున్నారు. . ఎప్పుడు తిరిగి వస్తారు.. మీ ఇంటి నెంబరు, వీధి పేరు తదితర వాటిని ఫోన్ ద్వారా పంపిస్తే సంబంధిత ఠాణాకు సమాచారం వెళ్తుందన్నారు. అయితే కనీసం మూడు రోజుల ముందు సమాచారం ఇవ్వాలన్నారు. మీ సమాచారాన్ని అందుకున్న సంబంధిత పోలీసులు వచ్చి మీ ఇంటికి సీసీ కెమెరాను ఏర్పాటు చేస్తారు. మీఇంటిలో దొంగలు పడితే సైరన్ మోగడంతో పాటు సంబంధిత పోలీసులకు సమాచారం వెళ్తుంది. పోలీసులు వెంటనే వెళ్లి దొంగలను పట్టుకుంటారు, దీని వలన చోరీలను కట్టడి చేయవచ్చని తెలిపారు. ఉచితంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. సీఐలు సత్యనారాయణ, హేమకుమార్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఎస్సై అమర్‌నాథ్‌రెడ్డిలున్నారు.



ప్రచార వాహనాన్ని ప్రారంభించిన డీఎస్పీ మాసూంబాషా, సీఐలు, ఎస్సైలు

భూకబ్జాలకు భూతల స్వర్గం!

(మొదటిపేజీ తరువాయి) వస్తున్నారు. వస్తున్న వ్యక్తుల్లో చాలా వరకు మద్యం సీసాలతో వస్తున్నారు. ఇక్కడ పొలాల చుట్టూ అనధికార కంచెలు నిర్మిస్తున్నారు. వీటికి రాత్రివేళల్లో విద్యుత్తు సరఫరా ఇస్తున్నారు. అభయారణ్యం కావడంతో దుప్పులు, జింకలు, కణుతులు, అడవిపందులు.. తదితరాలు ఈ ప్రాంతంలో తిరుగాడుతుంటాయి. రాత్రివేళల్లో విద్యుత్తు కంచెలకు తగిలి మృత్యువాత పడుతున్నాయి. దీనిపై సరైన పర్యవేక్షణ లేకపోవడం సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. అలా మృతిచెందిన జంతువుల ఆనవాళ్లు కూడా లేకుండా పోతున్నారు. వాటి మాంసంతో.. తెచ్చుకున్న మద్యంతో విందులు సాగుతున్నాయన్న మాటలు వినిపిస్తున్నాయి.

దర్జాగా కబ్జా : ఈ ప్రాంతంలో కొందరు వ్యక్తులు ఇష్టారాజ్యంగా పంటకుంటలను తవ్వేశారు. భారీ చెరువులను తలపించే రీతిలో ఇక్కడ తవ్వకాలు చేపట్టారు. వాటిలోనే బోర్లు వేయడం ఓ ఎత్తయితే.. సమీపంలోని జలవనరులను ధ్వంసం చేసి నీటిని మళ్లించుకుంటున్నారు. సమీపంలోని చెరువు నుంచి వచ్చే కాల్వను కుంటలోకి మళ్లించుకున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న కుంటలనూ వదిలిపెట్టడం లేదు. వాటి చుట్టూ కంచె నిర్మించేసి కబ్జాకు దిగారు. ఇష్టారాజ్యంగా నీటివనరులను అడ్డగించేయడంతో ప్రస్తుతం చెరువులో నీరు పక్కాగా ముందుకెళ్లలేని విధంగా తయారైంది. ఇక్కడ జలవనరులశాఖ వర్గాల పర్యవేక్షణ కరవవడంతో అడిగే వారే కరవయ్యారు. బినామీ పెద్దలు మాత్రం బిందుసేద్య పరికరాలు, ఆధునిక వ్యవసాయంతో అడ్డదారిలో సాగు చేస్తుండటం పరిస్థితి అద్దం పడుతోంది. మొత్తంగా శాఖల మధ్య సమన్వయలోపం ప్రస్తుతం సమస్యను జటిలం చేస్తోంది. అధికారుల పర్యవేక్షణ కరవవడం, ఎక్కడికక్కడ అక్రమార్కులు పాగా వేయడంతో పట్టించుకునే దిక్కులేకుండా పోయింది. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సి ఉంది. ప్రత్యేక విచారణ జరిపిస్తే అక్రమాల ఆనుపానులు పక్కాగా బహిర్గతమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడులో 'ఈనాడు' మాట్లాడుతూ కాశినాయన మండలంలో భూముల పరిస్థితిపై లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అధికారులతోనూ చర్చించి నిర్ణయానికి వస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా భూకుంభకోణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని వివరించారు.


కొండ అంచు వెంబడి సాగైన దానిమ్మతోట

వంచనకు గురై.. తల్లిదండ్రుల చెంతకు!

రాజంపేట నేరవార్తలు, న్యూస్‌టుడే : తెలిసీ తెలియని వయస్సులో మోసగాడి మాయ మాటలు నమ్మి కిడ్నాప్ గురైన బాలిక ఆరునెలల తర్వాత పోలీసుల చొరవతో తల్లిదండ్రుల పంచనచేరిన ఉదంతం రాజంపేట పట్టణంలో చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 14న పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్న ఓ బాలిక అదృశ్యమైనట్లు బాలిక బంధువులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ బాలిక తల్లిదండ్రులు బతుకు తెరువు నిమిత్తం కువైట్‌కు వెళ్లారు. కేసు దర్యాప్తు చేసిన పోలీసులకు చాలా రోజులు బాలిక ఆచూకీ తెలియలేదు. అదృశ్యమైందా లేక కిడ్నాప్‌కు గురైందో తెలియని స్థితిలో ఉన్నతాధికారులు కేసు దర్యాప్తును ప్రత్యేక బృందానికి అప్పగించారు. త్వరితగతిన ఛేదించాలని ఆదేశాలు జారీ చేయడంతో బాలిక వివరాలు ఆరా తీశారు. ఓ యువకుడు ప్రేమ పేరుతో మభ్యపుచ్చి తీసుకెళ్లినట్లు తెలియడంతో ఆ దిశగా దర్యాప్తును వేగవంతం చేశారు. ఆ యువకుడికి సహకరించిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని విచారించడంతో పూర్తి వివరాలు తెలిశాయి. పెనగలూరు మండలం ఎగువపల్లెకు చెందిన హరి అనే యువకుడు చదువు పూర్తిచేసి వివిధ పనులు చేశాడు. కొంతకాలం నుంచి ఖాళాగా తిరుగుతున్నాడు. ఈ క్రమంలో ఆ బాలిక వెంటపడి పరిచయం పెంచుకొన్నాడు. ప్రేమిస్తున్నానని నమ్మబలికాడు. వివాహం చేసుకొంటానని నమ్మించి ఇంటినుంచి వెళ్లిపోవడానికి సిద్ధం చేశాడు. తన స్నేహితుల సహకారంతో ఫిబ్రవరి 14న తన వెంట తీసుకెళ్లాడు. చెన్నైలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని నివాసమున్నారు. త్వరలో నీ మైనార్టీ తీరుతుందని, అనంతరం వివాహం చేసుకొంటానని నమ్మించాడు. అక్కడికి వెళ్లిన అనంతరం బాలికకు వాస్తవ జీవితం బోధపడింది. యువకుడి అసలురంగు తెలిసిపోయింది. ఈలోగా పోలీసులు అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకొన్నారు. వారిని జిల్లా ఉన్నతాధికారుల ఎదుట హాజరుపరిచారు. వారు బాలికకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో తల్లిదండ్రుల వద్దకు వెళ్లడానికి సుముఖత వ్యక్తం చేసింది. సదరు యువకుడిని విచారిస్తున్నారు. ఈ కేసులో నిందితుడికి సహకరించిన ఇద్దరు యువకులను గతంలోనే పోలీసులు రిమాండ్‌కు పంపారు. వీరితో పాటు నిందితుడికి సహకరించినట్లు ఆరోపణలు ఉన్న పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఓ వ్యక్తిని వీఆర్‌కు పంపినట్లు సమాచారం. దీనికి సంబంధించి మరో రెండురోజుల్లో నిందితుడిని రిమాండ్‌కు పంపనున్నట్లు తెలుస్తోంది. తొలుత అదృశ్యం కేసుగా నమోదు చేసిన పోలీసులు తర్వాత కిడ్నాప్ కేసుగా మార్చినట్లు సమాచారం.

ఓ యోధుడి ఆవేదన!

(మొదటిపేజీ తరువాయి) దివ్యజ్ఞాన సమాజ పాఠశాలలో ఎస్.ఎస్.ఎల్.సి. చదువుతున్నా. మా తండ్రి పెద్ద యల్లారెడ్డి వ్యవసాయం చేసుకుంటూ ఉద్యమంలో బ్రిటిష్ వారి పాలనకు వ్యతిరేకంగా జరిగే కార్యకలాపాల్లో ముందుండేవారు. ఇది సహించని బ్రిటీషు వారు ఆయన్ను జైలుకు పంపారు. దాంతో డబ్బులు అందక నా చదువుకు ఆటంకం ఏర్పడింది. ఇంటికి తిరిగొచ్చేసి మా తండ్రి వారసత్వాన్ని మీద వేసుకొని చెన్నూరులో జరిగిన స్వాతంత్రోద్యమ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చా. ఎన్.జి. రంగారావు శిష్యుడైన కర్నాటి రంగారెడ్డి చెన్నూరులో 500 మందితో రాజకీయ పాఠశాలను స్థాపించి యువకులను దేశ స్వతంత్ర్యం కోసం కార్యోన్ముఖులను చేసేందుకు శిక్షణ ఇచ్చారు. ఇక్కడ యువకునిగా అందరినీ సమీకరించే పాత్ర పోషించా.

క్విట్ ఇండియా ఉద్యమంలో

క్విట్ఇండియా ఉద్యమంలో భాగంగా రాకపోకలను అడ్డుకునేందుకు చెన్నూరు -కొండపేట వంతెనను, కొండపేటలో గల ఫారెస్టు బంగళా వద్ద పెద్ద సారవులను అనేక మంది యువకులతో కలిసి ధ్వంసం చేసి ఉద్యమాన్ని నడిపాం. ఇందుకు రిమాండ్‌లో 3 నెలల జైలును అనుభవించాం. తర్వాత వి.ఆర్.ఎ.లు తప్పుడు సమాచారం ఇచ్చారన్న నెపంతో అప్పటి డివిజన్ అధికారి శిక్ష నుంచి తప్పించారు. మా తండ్రి సత్యాగ్రహంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగే అనేక కార్యక్రమాలకు హజరవుతూ హింసాయుత కార్యకలపాలకు పాల్పడరన్న నెపంతో అప్పట్లో రూ 100 జరిమానా విధించారు. ఆ మొత్తం కట్టలేక 5 నెలలు జైలు శిక్షను అనుభవించారు. కర్నాటి రంగారావు చెన్నూరు వనం వీధిలో స్థాపించిన రాజకీయ పాఠశాలలో చెగిరెడ్డి బాలిరెడ్డి, కందుల ఓబులరెడ్డి (మార్కాపురం), దినకొండ. నరసింహులు (మార్కాపురం) శిక్షణ ఇచ్చేవారు. ఇందులో సోషలిజం, ప్రజాసామ్యం, కమ్యూనిజంకు సంబంధించిన వాటిని బోధించేవారు. ఈ శిక్షణ తరగతులకు ఇతర జిల్లాల నుంచి వచ్చేవారు. మద్రాసులో వావిలాల గోపాలకృష్ణయ్య, టంగుటూరి ప్రకాశం పంతులు అధ్యక్షతన జరిగిన ఆంధ్ర మహాసభకు హాజరయ్యాం. కడపకు చెందిన ఆయుర్వేద వైద్యుడు గాజులపల్లె వీరభద్రరావు చెన్నూరులోని గోధిన వీధిలో కొంత మంది సభ్యులతో కలిసి యువకులకు శిక్షణ ఇస్తుండేవారు. గాంధీ చేసే ఉద్యమాలను గురించి వివరించి ఉత్తేజపరిచేవారు. ఇలా చాలా ఉద్యమాల్లో పాల్గొని స్వతంత్ర్యం కోసం పోరాడాం.

నాడు లంచమంటే తెలియదు

నాడు బ్రిటిష్ కాలంలో లంచమంటే ఏమిటో తెలియదు. ఇప్పుడు లంచం లేనిదే ఏ పనీ జరగడం లేదు. సమాజంలో అవినీతి పెరిగింది. స్వతంత్రంగా కార్యాలయాల్లో ఏ పనీ చేయడం లేదు. దారిన పోతున్నప్పుడు పట్టపగులు వీధిన లైటు వెలుగుతున్నా ఆప్ చేయాలన్న భావన రావడం లేదు. చేసే ప్రతి పనిలో నాకు ప్రయేజనం ఏమిటనే ఆలోచిస్తున్నారు. ఇలాంటి వాతావరణం దేశ యువత మీద ప్రభావం చూపుతుంది. వృద్ధులైన తల్లిదండ్రులను బిడ్డలు ఆదరణ చూపకపోవడానికి స్వార్థ పూరిత ఆలోచనలు, మారిపోయిన స్వార్థ వాతావరణమే కారణం. దేశానికి బ్రిటిష్ పాలకుల నుంచి స్వతంత్ర్యం సంపాదించాం. నేటికీ సమాజంలో ఆర్థిక సమానత్వం సాధించలేకపోయాం. సమాజంలోని ప్రతి వ్యక్తి తనకు దేశం ఏమిచ్చిందని ప్రశ్నిస్తున్నారు. దేశానికి నేను ఏమి ఇచ్చానని ప్రశ్నించుకోవడం లేదు. స్వాతంత్ర్యం ఇక్కడి పంచభూతాలను ఆస్వాదించి స్వతంత్రంగా జీవించే హక్కును కల్పించింది. ఏమిచ్చింది అనే ప్రశ్నించే హక్కును కూడా ఇచ్చింది. ఇంతకన్నా ఏమి కావాలి. ఆ పంచభూతాలను చెరబట్టి భారతావని కుమిలిపోయేలా చేయవద్దు. స్వాతంత్ర్యం అర్థం మార్చి స్వార్థంతో బతకొద్దు.. బతుకు పరమార్థం వరవద్దు.

ఎస్పీని వరించిన గ్యాలెంటరీ పతకం

(మొదటిపేజీ తరువాయి) పెంచుతా. పోలీసు శాఖ ఔన్నత్యాన్ని పెంపొందిస్తా. నర్సీపట్నంలో ఉన్నప్పుడు చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రకటించారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచింది. పోలీసు శాఖలో చేరి ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నా.

ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్య ఫలాలు అందాలి

ప్రతి భారతీయుడికి స్వాతంత్ర్య ఫలాలు అందాలి. జిల్లా పోలీసుశాఖ తరపున శాంతిభద్రతలకు పెద్దపీట వేస్తున్నాం. నాడు ఎంతోమంది మహానుభావులు తమ ప్రాణాలను అర్పించడం వల్లే నేడు మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నాం. దేశ సరిహద్దుల్లో మన కోసం నిద్ర లేకుండా పహారా కాస్తున్న జవాన్లకు మనమందరం ఎంతో రుణపడి ఉన్నాం. ఈ స్వాతంత్ర్యాన్ని పదికాలాల పాటు కాపాడుకోవాలి. జిల్లా ప్రజలందరికి 71వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

- అట్టాడ బాబూజీ,
జిల్లా పోలీసు అధికారి, కడప.

ఎస్ఐ నరసయ్యకు ఇండియన్ పోలీసు పతకం

ప్రొద్దుటూరు పురపాలక న్యూస్‌టుడే: మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ-2గా పని చేస్తున్న బాలశెట్టి నరసయ్యకు ఇండియన్ పోలీసు మెడల్ పురస్కారం దక్కింది. మంగళవారం తిరుపతిలో నిర్వహించే పంద్రాగష్టు వేడుకల్లో సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈయన సోమవారం తిరుపతికి బయల్దేరి వెళ్లారు. పోలీసుశాఖలో 1979లో పోలీసు ఉద్యోగంలో చేరారు. ఆ తరువాత 2008లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2012లో ఏఎస్ఐగా, 2016లో ఎస్ఐగా పదోన్నతులు పొందారు. ప్రొద్దుటూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో ఏఎస్ఐగా ఉన్నప్పుడు మంచిగా విధులు నిర్వర్తిస్తున్నారని నాటి ఎస్పీ అశోక్‌కుమార్ ఇండియన్ పోలీసు మెడల్ పురస్కారానికి సిఫార్సు చేశారు. ఆ తరువాత 2016లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నుంచి మెడల్ అవార్డు దక్కిందని ప్రకటించారు. నేడు సీఎం చంద్రబాబునాయుడు చేతులు మీదుగా అందుకోబోతున్నారు.



గండికోట నివేదిక సిద్ధం?

జిల్లా(సచివాలయం), న్యూస్‌టుడే: గండికోట ముంపు పరిహారంపై విచారణ పూర్తయినట్లు తెలుస్తోంది. గండికోట పరిహార పంపిణీపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ముంపు పరిహారంపై విచారణ చేపట్టాలని సంయుక్త కలెక్టర్-2 శివారెడ్డిని నియమించారు. ఈ నేపథ్యంలో జేసీ-2 క్షేత్రస్థాయిలోనూ, తన కార్యాలయంలోనూ పలు దస్త్రాలను పరిశీలించారు. ఆనంతరం ఆయన విచారణకు సంబంధించి పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందించినట్లు సమాచారం. అయితే ఆ నివేదికను కలెక్టర్ ఆసాంతం పరిశీలించిన పిదప ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలుస్తోంది.

బాలికను మోసం చేశాడంటూ ఫిర్యాదు

రాజంపేట నేరవార్తలు, న్యూస్‌టుడే : ఒక బాలికకు మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకొంటానని నమ్మించి మోసం చేసిన ఘటనలో నక్కల అంజిపై కేసు నమోదు చేసినట్లు రాజంపేట పట్టణ ఎస్సై రాజగోపాల్ తెలిపారు. కర్నూలు జిల్లా డోన్‌కు చెందిన బాలిక కుటుంబీకులు బతుకు తెరువు నిమిత్తం రాజంపేటకు వచ్చారు. అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన యువకుడి కుటుంబం కూడా ఉపాధి కోసం పట్టణానికి వచ్చారు. కుటుంబ సభ్యులతో పాటు బాలిక, యువకుడు కూడా కూలి పనులకు వెళ్లేవారు. అలా ఒకే ప్రాంతానికి పనులకు వెళ్లిన సందర్భంలో వీరికి పరస్పరం పరిచయమైంది. పరిచయం ప్రేమగా మారడంతో అంజి పెళ్లి చేసుకొంటానని బాలికను నమ్మించి శారీరక సంబంధం కొనసాగించాడు. అనంతరం వదిలించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఆ యువకుడికి ఇంట్లో వారు వివాహం నిశ్చయం చేయడంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఎందరో మహానుభావులు.. స్వేచ్ఛా పిపాసులు

జిల్లాలో స్వాతంత్ర్య ఘట్టాలు

ఉత్తుంగ తరంగాలా ఉద్యమాలు

గాంధీజీ పర్యటనలు

నాయకుల స్ఫూర్తి



దేశం రెండు శతాబ్దాలపాటు విదేశీ పాలనలో మగ్గిపోయింది. పరాయి పాలనలో ప్రజల బానిస బతుకులు విద్యావంతులను ఆలోచింపజేశాయి. దేశ బంధనాల విముక్తి కోసం ప్రారంభమైన ఉద్యమాలు క్రమంగా విస్తరించాయి. గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి దేశానికి తిరిగివచ్చిన అనంతరం స్వాతంత్ర్య పోరాటం కొత్త పుంతలు తొక్కింది. స్వాతంత్రోద్యమ ఘట్టాల్లో ముఖ్యమైన వందేమాతరం, స్వపరిపాలన, సహాయ నిరాకరణ, సైమన్ కమిషన్ బహిష్కరణ, సత్యాగ్రహం, శాసనోల్లంఘన, క్విట్ ఇండియా ఉద్యమాల్లో జిలాకు చెందిన అనేకులు క్రియాశీలక పాత్ర పోషించారు. ఇక్కడి ప్రజలను జాగృతి పరచటానికి మహాత్మాగాంధీ జిల్లాలో మూడుసార్లు పర్యటించారు. నాటి ఉద్యమాల్లో పాల్గొని అనేకమార్లు జైలు జీవితం గడిపిన నేతలకు కొదవలేదు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుల త్యాగాలు, పోరాట స్ఫూర్తిని ఒకసారి పరిశీలిస్తే.. - న్యూస్‌టుడే బృందం



సతీసమేతంగా ఉద్యమబాట

ప్రొద్దుటూరు, బద్వేలు, న్యూస్‌టుడే: కడప జిల్లా ప్రజలతో జాతిపిత మహాత్మాగాంధీకి అనుబంధం ఉంది. స్వాతంత్రోద్యమం కోసం ప్రజల్లో చైతన్యం కల్పించటానికి వీలుగా ఆయన ఈ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. 1929 మే 17, 18వ తేదీల్లో కడప జిల్లాలో ఆయన సతీసమేతంగా పర్యటించారు. జిల్లాలోని కొండాపురం, మంగపట్నం, మారెడ్డిపల్లె, ముద్దనూరు, చిలమకూరు, నిడుజువ్వి, ఎర్రగుంట్ల గ్రామాల మీదుగా ప్రత్యేక వాహనంలో ప్రొద్దుటూరు చేరారు. అక్కడి అమ్మవారిశాలలోని వాసవీ మాతను దర్శించుకున్నారు. గాంధీజీ సందర్శనకు పెద్ద సంఖ్యలో జనం తరలి వచ్చారు. అప్పటి జమ్మలమడుగు తాలుకాబోర్డు ప్రెసిడెంట్ నరసారెడ్డి, న్యాయవాది శ్యామయార్, వంకదారి వెంకట సుబ్బయ్య శెట్టి ఖద్దరు నిధికి రూ.266 విరాళంగా అందజేశారు. విదేశీ వస్త్ర బహిష్కరణ, మద్యపాన నిషేధం, అశ్పృశ్యత నివారణ, హిందూ ముస్లింల ఐక్యతను ఈ సందర్భంగా గాంధీజీ నొక్కిచెప్పారు.



పర్యటన ఇలా

చిలమకూరు: చిలమకూరుకి గాంధీజీ, కస్తూరీ బాతో కలసి వాహనంలో రాత్రి 9.40 గంటలకు చేరారు వీరిని చూడటానికి వందల మంది మహిళలు స్థానికులు వేచి ఉన్నారు. ఇక్కడ గాంధీ స్వరాజ్య నిధికి రూ. 348 విరాళాన్ని అందజేశారు.

నిడుజివ్వి: నుడిజువ్వికి రాత్రి 10 గంటలకు చేరుకున్న వీరికి ఆగ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. భూతపురి నారాయణ స్వామి ఖద్ధరు నిధికి రూ. 116 విరాళంగా అందజేశారు.

ఎర్రగుంట్ల: ఇక్కడకు 10.15 గంటలకు ప్రత్యేక వాహనం చేరుకుంది. జనం ఘన స్వాగతం పలికారు. ఎర్రగుంట్ల మైదానంలో సమావేశం నిర్వహించారు. గాంధీజీ దంపతులపై ప్రజలు పూల వర్షం కురిపించారు. పేదల సాయం కోసం అందరూ ఖద్దరు ధరిస్తామని ప్రమాణం చేయాలని గాంధీజీ సూచించారు. ఇక్కడ గాంధీజీ దంపతులను సన్మానించారు. కేతు వెంకటరెడ్డి ఖద్దరు నిధికి రూ. 116 అందజేశారు.

ప్రొద్దుటూరు: ఎర్రగుంట్ల నుంచి ప్రొద్దుటూరు పట్టణానికి 11 గంటలకు చేరారు. మార్గమధ్యలో ప్రయాణించే సమయంలోనే గాంధీజీ కొద్దిసేపు నిద్రపోయారు. అనంతరం నిద్ర లేచిన ఆయన ప్రొద్దుటూరులోని కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద కొద్దిసేపు ఆగారు. వాసవీ మాతను దర్శించుకున్నారు. అనంతరం శెట్టిపల్లి కొండారెడ్డి భవనంలో బస చేశారు. మరుసటి రోజు అంటే 18వ తేదీన వసంతపేట పురపాలిక కార్యాలయాన్ని సందర్శించారు. గౌరవ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించారు. సన్మానించి విరాళాలను అందజేశారు. ఆర్య వైశ్య సమాజం, తాలుకా బోర్డు, పురపాలిక సంఘం వారు గాంధీజీ దంపతులను సన్మానించారు. పురపాలిక సంఘం రూ.50, తాలుకా బోర్డు రూ. 58, కడప మితపాన సమితి వారు రూ. 116 విలువైన బంగారు కాసులను ఖద్ధరు నిధికి అందజేశారు. కృష్ణముని గంగాజల పాత్రను ఇవ్వగా గాంధీ దాన్ని వేలం వేశారు. దాన్ని తిరిగి కృష్ణముని రూ. 10లకు దక్కించుకున్నారు. ఆర్యవైశ్య సమాజం వారు 316 బంగారు కాసులను మాత్రమే అందజేయడం పట్ల గాంధీజీ నిరాశకు లోనయ్యారు. అనంతరం కోటిరెడ్డితో కలిసి సాయంత్రం 6.30 గంటలకు ప్రత్యేక వాహనంలో చాగలమర్రికి పయనమయ్యారు.



మూడుసార్లు కడప పర్యటన


1921, 1929, 1934 సంవత్సరాల్లో మూడు దఫాలుగా గాంధీ కడప జిల్లాను సందర్శించారు. గాంధీజీ జిల్లాకు వచ్చినప్పుడు ప్రజలంతా అద్భుతమైన చైతన్యాన్ని ప్రదర్శించి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని కొనసాగించారు. గాంధీజీ ప్రతి జిల్లా నుంచి 160 మంది స్వాతంత్రోద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలు గాంధీజీని ఆశ్చర్యపరుస్తూ 248 మంది పాల్గొన్నారు. అప్పటి ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, అనంతపురం తరువాత జిల్లా మూడో సానంలో నిలిచింది. ఇక్కడి ఉద్యమకారులను చూసి అప్పటి కలెక్టర్ కడపను రెండో గుంటూరుగా పేర్కొంటూ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. 1921లో కడప గాంధీజీ అని పిలిచే దేవిరెడ్డి రామసుబ్బారెడ్డి ఇంట్లో మూడు రోజులపాటు గాంధీజీ బసచేశారు. 1929 చెట్టిపల్లి కొండారెడ్డి ఇంట్లో బసచేసి రాట్నం వడికి ప్రజలకు అహింస, సత్యాగ్రహం గురించి చైతన్యం తీసుకువచ్చారు.

త్యాగధనుల గడ్డ... అగడూరు

స్వాతంత్ర్య ఉద్యమంలో కడప జిల్లాకు చెందిన అనేక మంది నాయకులు వీరోచితంగా పాల్గొన్నారు. ఇందులో పులివెందుల ప్రాంతానికి చెందిన గాడిచర్ల హరిసర్వోత్తమరావు, దేవిరెడ్డి రామసుబ్బారెడ్డి, డి.రామకృష్ణారెడ్డి, చవ్వా బాలిరెడ్డి తదితరులు ముఖ్యపాత్ర పోషించారు. బ్రిటిష్ పాలకుల చెర నుంచి భరతమాతను విడిపించడంలో అనేక త్యాగాలు చేశారు. జిల్లా స్వాతంత్ర్య ఉద్యమంలో పులివెందుల ప్రాంతం కేంద్ర బిందువుగా నిలిచింది. - లింగాల, న్యూస్‌టుడే:

తొలి రాజకీయ ఖైదీ గాడిచెర్ల

స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంధ్ర రాష్ట్రంలో తొలి రాజకీయ ఖైదీ సింహాద్రిపురానికి చెందిన గాడిచర్ల హరి సర్వోత్తమరావు అవటం ఈ ప్రాంతీయులకు గర్వ కారణం. 1921 సంవత్సరం సెప్టెంబరులో రాయలసీమలో గాంధీజీ పర్యటించారు. నాటి ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గాడిచర్ల హరిసర్వోత్తమరావు గాంధీజీ పర్యటనకు నాయకత్వం వహించారు. అప్పట్లో కడప జిల్లాలో నిర్వహించిన పలు సభల్లో గాంధీజీ ఉపన్యాసాలను గాడిచర్ల అనువదించారు.



పోరాటం లేదా మరణం

స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకఘట్టంలో 'పోరాడుదాం లేదా మరణిద్దాం' అంటూ యువతను తట్టి లేపిన చవ్వా బాలిరెడ్డి స్వగ్రామం సింహాద్రిపురం మండలంలోని కొత్తపల్లె. 1940 దశకంలో విద్యార్థిగా ఉన్న ఆయన గాంధీజీ పిలుపుతో పెద్దజూటూరులో వ్యక్తి సత్యాగ్రహం చేసి 5 నెలలు జైలు శిక్ష అనుభవించారు. మొత్తంపై 18 నెలలు జైలు శిక్ష అనుభవించారు. ఆంధ్రకేసరి టంగటూరు ప్రకాశం పంతులతోపాటు జైలు జీవితం గడిపారు. అప్పటి పులివెందుల తాలూకాలో పర్యటిస్తూ అచ్చవెల్లి గ్రామంలో కరవు నివారణ సభ ఏర్పాటు చేశారు.

◆ కడప గాంధీగా పేరొందిన దేవిరెడ్డి రామసుబ్బారెడ్డి స్వగ్రామం కోరగుంటపల్లె. 1902లో జన్మించిన ఈయన స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అనేకమార్లు జైలుకెళ్లారు. తమిళనాడులోని తిరుచాపల్లెలో 1940-41లో ఏడాదిపాటు జైలు శిక్ష అనుభవించారు. కడపకు మహాత్మాగాంధీ వచ్చినప్పుడు కలెక్టరు కార్యాలయం ఎదురుగా ఉన్న రామసుబ్బారెడ్డి ఇంటిలోనే బస చేశారు.

క్విట్ ఇండియా ఉద్యమం

కోరగుంటపల్లెకు చెందిన దేవిరెడ్డి రామకృష్ణారెడ్డి 1941లో సత్యాగ్రహం చేసి 4 నెలలు జైలు శిక్ష అనుభవించారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో 6 నెలలు జైలు జీవితం అనుభవించారు. 1947లో జిల్లా బోర్డుకు అప్పటి లింగాల ఫిర్కా నుంచి ఎన్నికయ్యారు.

◆ వేములకు చెందిన మేడా నాగిశెట్టి క్విట్ ఇండియా సందర్భంగా 1941లో జైలు శిక్షను అనుభవించారు.

◆ తొండూరు మండలం అగడూరుకు చెందిన ఆరవీటి నరసయ్య శెట్టి 1941లో వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. భారత రక్షణ చట్టం ప్రకారం 1942 డిసెంబరు 9 నుంచి 1944 మే 15వతేదీ వరకు క్విట్ ఇండియా సందర్భంగా కఠిన శిక్ష అనుభవించారు.

◆ అగడూరుకు చెందిన కొప్పల నారాయణరెడ్డి వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. 1941 ఫిబ్రవరి 19 నుంచి 6 నెలలపాటు, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు 1942 అక్టోబరు 10 నుంచి 18 నెలలు ఆలీపురం జైలులో శిక్ష అనుభవించారు.

◆ అగడూరుకు చెందిన అలవలపాటి బాలవీరారెడ్డి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. 1942 అక్టోబరు 19 నుంచి ఏడాది కాలం కఠిన శిక్ష అనుభవించారు. డిఫెన్స్ ఇండియా చట్టం మేరకు 1943 సెప్టెంబరు 5 నుంచి 1944 మార్చి 13వ తేదీ వరకు వేలూరు, తంజావూరు జైళ్లలో శిక్ష అనుభవించారు.

◆ తొండూరు మండలం తుమ్మలపల్లెకు చెందిన బండి వెంకటరామిరెడ్డి సైన్యంలో పనిచేస్తూ స్వాతంత్ర ఉద్యమానికి ఆకర్షితుడయ్యారు. ఉద్యోగానికి రాజీనామా చేసి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. 1942 డిసెంబరు నుంచి 3 సంవత్సరాలపాటు జైలు శిక్ష అనుభవించారు.

◆ సింహాద్రిపురానికి చెందిన పిల్లా వెంకటరామిరెడ్డి రచయిత, ఉపాధ్యాయుడిగా పని చేస్తూ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. 1983 ఏప్రిల్ 12వ తేదీ నుంచి ఏడాదిపాటు జైలు శిక్ష అనుభవించారు.



◆ పెద్దజూటూరుకు చెందిన చప్పిడి వెంకటనారాయణరెడ్డి 1940లో వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఈయనకు ఏడాది పాటు జైలు శిక్ష విధించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు మరో ఏడాది జైలు శిక్ష అనుభవించారు. 1972లో భారత స్వాతంత్ర్య రజతోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఈయనను తామ్రపత్రంతో సన్మానించింది.

◆ తెలికి గ్రామానికి చెందిన సింహం వెంగయ్య నాయుడు వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు 1941లో ఆరు నెలలు జైలుశిక్ష అనుభవించారు.

◆ పైడిపాళెంకు చెందిన తుమ్మలూరు వెంకటకొండారెడ్డి వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. దీంతో 1941లో ఆరు నెలలపాటు జైలు శిక్ష అనుభవించారు. దీంతోపాటు వంద రూపాయల జరిమానాతోపాటు 7 నెలలు వేలూరు జైలులో శిక్ష అనుభవించారు. ◆ తుమ్మలపల్లెకు చెందిన సంకటి వీరారెడ్డి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ముద్దనూరు తపాలాశాఖ సామగ్రి ధ్వంసం కేసులో ఈయన నిందితుడు. 1943 డిసెంబరు 20వ తేదీ నుంచి రెండేళ్ల పాటు జైలు శిక్ష, రూ. 400 జరిమానా చెల్లించారు.

మహిళా నేతలు

కడప రామసుబ్బమ్మ, ప్రతాపగిరి శాంతాబాయి, ఎద్దుల శివమ్మ, పవన కుమారిదేవి ఉద్యమాల్లో తమదైన పాత్ర పోషించారు. జిల్లాలోని ఉద్యమకారులంతా ఒక ఎత్తు అయితే జమ్మలమడుగు, పెద్దపసుపుల గ్రామానికి చెందిన ఎద్దుల ఈశ్వరరెడ్డి ఒక ఎత్తు. ఆంగ్లేయుల కాలంలోనే ఈయన రెండుమార్లు ఎంపీగా ఎన్నికయ్యారు.

◆ భద్రంపల్లె కదిరి రామిరెడ్డి గ్రామ కరణంగా వ్యవహరించారు. ఆపై వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు 1941లో 9 నెలలు జైలుశిక్ష, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు 1943 డిసెంబరు 20వతేదీ నుంచి రెండేళ్ల జైలు శిక్ష అనుభవించారు. ముద్దనూరు తపాలా సంచుల అపహరణ కేసులో ఈయన నిందితుడు.

◆ అగడూరుకు చెందిన అలవలపాటి పెద్ద వీరారెడ్డి మెట్రిక్యులేషన్ వరకు చదివారు. వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. దీంతో ఈయనకు నాటి పాలకులు 1941 జనవరి 8 నుంచి 6 నెలలపాటు జైలు శిక్ష అనుభవించారు.

◆ కోరగుంటపల్లెకు చెందిన చవ్వా రామిరెడ్డి క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా 1942 డిసెంబరు 12 నుంచి 3 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారు.


◆ ఇదే గ్రామానికి చెందిన వెంకటకొండారెడ్డి, అగడూరుకు చెందిన అలవలపాటి వీరారెడ్డి, తుమ్మలపల్లె వది రెడ్డి సుబ్బారెడ్డిలు క్విట్ ఇండియా ఉద్యమం, వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలు శిక్ష అనుభవించారు.

◆ స్వాతంత్ర్య ఉద్యమంలో పులివెందుల ప్రాంతం నుంచి పాల్గొన్న సమరయోధులు వివరాలు గ్రామాల వారీగా ఇవీ.

◆ అగడూరు, కోరగుంటపల్లె, పైడిపాళెం, వైకొత్తపల్లె, వేముల, కసనూరు, తుమ్మలపల్లె, ముసల్‌రెడ్డిపల్లె, భద్రంపల్లె, తెలికి, పెద్దజూటూరు, బొజ్జాయిపల్లె, సింహాద్రిపురం, తెలికి, పెద్దజూటూరు గ్రామాల పరిధిలో వ్యక్తి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. వీరు మనందరి నడుమ భౌతికంగా లేరు. వీరు ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని నాటి పాలకులను గడగడలాడించారు.

టోపీతోనే

మహాత్మా గాంధీ ప్రియ శిష్యుడైన కోరగుంటపల్లె వాసి డి.రామకృష్ణారెడ్డి నిత్యం తలపై ఖద్దరు టోపీతో దర్శనమిచ్చేవారు. దీంతో ఆయనకు 'పులివెందుల తాలూకా సత్యాగ్రహి'గా పేరొచ్చింది. ఆపై ఉద్యమంలో భాగంగా జైలు జీవితం గడిపారు.



సత్యాగ్రహ శిబిరంలో రామకృష్ణారెడ్డి, కోరగుంట పల్లె

తెల్లదొరల పాలనను నిరసిస్తూ 1847లో జిల్లాలో ఉద్యమం ప్రారంభమైంది. 1921 సెప్టెంబరు 27వతేదీన గాడిచర్ల హరిసర్వోత్తమరావు నాయత్వంలో రాజంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో మహాత్మాగాంధీ ప్రసంగించారు. మరునాడు కడప నగరంలో పర్యటించి విదేశీ వస్త్రాలను దహనం చేయాలని గాంధీజీ పిలుపునిచ్చారు. ఖాదీ ఉద్యమానికి నిధుల సేకరణకు 1929 17వతేదీన కడపలో గాంధీజీ పర్యటించారు. 1929 మే 17వతేదీన మహాత్మా గాంధీ ప్రొద్దుటూరు వచ్చారు. 1933 డిసెంబరు 31న కడపకు వచ్చినప్పుడు కోరగుంటపల్లె వాసి రామసుబ్బారెడ్డి స్వగృహంలో విడిది చేశారు. 1934 జనవరి 2వతేదీన కడపలో స్వదేశీ ఎంపోరియాన్ని ప్రారంభించారు.

అల్లూరి మా ఇంట...



బాబూరావునాయుడు
కలెక్టర్, కడప

'స్వాతంత్ర్య పోరాటంలో మా కుటుంబానికి ఎంతో సంబంధం ఉంది. సాక్షాత్తు అల్లూరి సీతారామారాజు మా ఇంటికి వచ్చి ఆతిథ్యం స్వీకరించారు. మా బంధుగణం ఆ పోరాటాల్లో పాలుపంచుకుంది. అందుకే స్వాతంత్ర్య వేడుకలంటే మాకు ఇష్టమ'ని జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు పేర్కొన్నారు. మాది విశాఖపట్నం జిల్లా. రంపపితూరులో అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారిలో గంటం దొర, సింగం దొర, ఎండు పడాలు వీరంతా మా సమీప బంధువులే. సీతారామరాజుతో కలసి నడిచి ఉద్యమంలో పాల్గొన్నారు. ఆపై అండమాన్‌లో జైలు జీవితం గడిపారు. అల్లూరి సీతారామారాజుకు కుడి, ఎడమ భుజాలుగా మా కుటుంబీకులే వ్యవహరించారు. అప్పటి తెల్లదొరలు మా కుటుంబీకులను బంధించి ఉరితీసేందుకు అండమాన్‌లోని సెల్యులార్ జైలుకు తరలించారు. అనంతరం వీరికి జీవితఖైదు విధించారు. దీనికి సంబంధించిన ఆధారాలు కూడా నేటికీ నావద్ద ఉన్నాయి. ఎండు పడాలు అక్కడే స్థిరపడిపోయారు. అక్కడి అమ్మాయినే పెళ్లి చేసుకోవడంతో మా ప్రాంతానికి రాలేదు. 1978 ప్రాంతంలో ఎండు పడాలు మృతిచెందారని అప్పట్లో రేడియో ప్రసారం చేసింది. అప్పటి వరకు మాకా విషయం తెలియలేదు. ఎండు పడాలు కుమారుడు కృష్ణా జిల్లాలో పెళ్లి చేసుకున్నారు. దీంతో మా సంబంధాలు మెరుగయ్యాయి. అల్లూరి సీతారామరాజు మా ఇంట విందుకు వచ్చారని మా పెద్దలు తెలిపారని కలెక్టర్ బాబూరావు పేర్కొన్నారు. ఉద్యమంలో భాగంగా మా ఇంటికి వచ్చిన సందర్భంలో ఉద్యమకారులంతా విందులో పాల్గొనేవారని, అల్లూరి మాత్రం అరటి పండు, తేనె కలుపుకుని ప్రత్యేక ఆహారం తీసుకున్నారని పెద్దలు చెప్పారన్నారు. పిడికెడు నిండా అరటి పండు పట్టుకుని రెండు చివర్లను తొలగించి అరచేతిలోని పండును తేనెలో కలుపుకుని తిన్నారని చెప్పారన్నారు. అంతేగాకుండా ఆ రాత్రికి అక్కడే బస చేసి మరుసటి రోజు ఉదయాన్నే పాడేరులోని పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసినట్లు ఆనవాలున్నాయన్నారు. అల్లూరి సీతారామరాజు, మా కుటుంబీకులు పండు పడాలు, గంటం దొర, సింగందొరల గురించి మానాన్న మంజునాయుడు, మా మామ నారాయణరావు నిత్యం చెప్పేవారని గుర్తు చేశారు. మామామ నారాయణరావు నాగార్జున సాగర్, జూరాల ప్రాజెక్టు తిరుపతిలోని డ్యాం నిర్మాణాల్లో కీలకపాత్ర పోషించారని తెలిపారు. స్వాతంత్ర్య సమరంలో అల్లూరి సీతారామరాజుకు ఆశ్రయం కల్పించడం, మద్దతుగా ఉండటంలో మా కుటుంబీకుల పాత్ర అపూర్వం.

- న్యూస్‌టుడే జిల్లా సచివాలయం

బ్రిటిష్ వ్యతిరేకతకు నాంది

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా కడప నగరంలోని యాదాచల వెంకటయ్య వీధి(వైవీస్ట్రీట్) లోని జుమ్మామసీదులో ప్రప్రథమంగా నిరసన సాగింది. 1832లో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు చనిపోయిన పందిపిల్లను మసీదులో వేశారు. దీంతో బ్రిటిష్‌వారిపై ముస్లింలలో తీవ్ర వ్యతిరేకత పెల్లుబికింది. నాటి కలెక్టర్ కొక్రేన్ దూరంగా ఉండడంతో సబ్ కలెక్టర్ మాక్డోనాల్డ్‌ను పరిస్థితిని అదుపులో ఉంచమని ఆదేశించారు. అప్పటికే పరిస్థితులు గందరగోళంగా ఉన్నాయి. సైనికులు లేకుండా వెళ్లిన సబ్‌కలెక్టరు మాక్డోనాల్డ్‌ను ఒక వ్యక్తి కత్తితో గాయపరిచారు. కాల్పులు సాగేలోపే ఆయనపైదాడి జరిగింది. దీంతో ఆయన అక్కడికక్కడే మరణించారు. ఈ వార్తవిని ఆయన భార్య స్పృహ తప్పి రెండు వారాల్లో మృతి చెందారు. నేటికి వీరి సమాధులు దొరల ఘోరీల పేరుతో నిర్మల ఉన్నత పాఠశాల వెనుకన శ్మశాన వాటికలో ఉన్నాయి. - న్యూస్‌టుడే కడప సాంస్కృతికం

బద్వేలు.. బంధం

బద్వేలు, పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సంగ్రామంలో బద్వేలు నియోజకవర్గం నుంచి అనేక మంది నాయకులు పాల్గొన్నారు. ఇందులో ముఖ్యులు కలసపాడు మండలానికి చెందిన టేకూరి సుబ్బారావు. ఈయన 20 సంవత్సరాల వయస్సులో ఉద్యమంలో పాల్గొన్నారు. దీంతో ఈయన్ను ముద్దనూరు రైలుదోపిడీ ఘటనలో అరెస్టు చేశారు. ఆ తరువాత ఈయన 1955 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో పాల్గొన్నారు. పోరుమామిళ్లకు చెందిన ముచ్చెర్ల వెంకటనారాయణ గుప్తా, బి.మఠం మండలం చౌదరివారిపల్లెకు చెందిన బొమ్మన రామిరెడ్డి కూడా ఉద్యమంలో పాలుపంచుకున్నారు. రామిరెడ్డి అప్పట్లో జిల్లా బోర్డులో గుమస్తాగా పనిచేసేవారు. గుమస్తా ఉద్యోగానికి రాజీనామా చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. అట్లూరు మండలంలోని కలమలకూరు చిదానందం పోరాటంలో పాల్గొని నాటి పాలకులకు ఎదురొడ్డారు. ఆయన విశిష్ట సేవలను గుర్తించి బి.కోడూరు మండలం సగిలేరుకు వడ్డెమాను చిదానందం సగిలేరు ప్రాజెక్టు అని నామకరణం చేశారు. కాశీనాయన మండలంలోని ఆనంవారిపల్లె గ్రామానికి చెందిన గాజులపల్లె వీరభద్రరావు ఆయుర్వేద వైద్యులు. గాంధీజీ పేదలను దృష్టిలో ఉంచుకుని చొక్కా వేసుకోకుండా త్యజిస్తే ఈయన కూడా ఆయన బాటలో పయనిస్తూ చొక్కాలేకుండా తిరిగారు. కమలకూరు నాగిరెడ్డి సుబ్బారెడ్డి కూడా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.



బద్వేలు సమితి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల శిలాఫలకం

సన్నాహక సంబరం : స్వాతంత్ర్య దినోత్సవాలు సందర్భంగా జిల్లావ్యాప్తంగా నిర్వహించటానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈమేరకు సోమవారం వివిధ పాఠశాలల విద్యార్థులు ముందస్తు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. సిద్ధవటం కోటలో ఒక పాఠశాల విద్యార్థుల విన్యాసాలను చూడొచ్చు. - న్యూస్‌టుడే, సిద్ధవటం



గర్విస్తున్నా..



నాపేరు సారెడ్డి శివలక్షుమ్మ. సింహాద్రిపురం మండలం నంద్యాలపల్లె మా స్వగ్రామం 14వ ఏట అగడూరుకు చెందిన మా మేనమామ సారెడ్డి చిన్న ఓబుళరెడ్డికి ఇచ్చి పెళ్లి చేశారు. అప్పట్లో సత్యాగ్రహం, ఉద్యమాలు అంటూ ఇంటి పట్టున ఉండేవారు కాదు. కొన్నిసార్లు జైలు శిక్ష సైతం అనుభవించారు. పెళ్లి బంధానికి ఒక కుమార్తె జన్మించారు. అలా ఉద్యమాలతోనే కాలం గడిచిపోయింది. మా పెళ్లి అయిన 15 ఏళ్ల తరువాత ఆయన మృతి చెందారు. స్వాతంత్ర్య సమరయోధుల కోటా కింద రూ.20 వేలు వరకు పింఛను అందుతోందని ఈమె గర్వంగా తెలిపారు. బ్రిటీష్ పాలకుల నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన తనభర్త జ్ఞాపకాలు కళ్ల ముందు కదలాడుతున్నాయని వారి త్యాగఫలం అనుభవిస్తున్నామన్నారు.

తామ్రపత్రంతో సత్కారం



తెల్లవారి కబంధ హస్తాల నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు తన తండ్రి పోరాటం చేశారు. ఇది మా కుటుంబానికి గర్వకారణం. వ్యక్తి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో మాతండ్రి కొప్పల నారాయణరెడ్డి పాల్గొన్నారు. రెండేళ్లకు పైగా జైలు శిక్ష అనుభవించారు. 1972 భారత స్వాతంత్ర్య రజతోత్సవం సందర్భంగా ప్రభుత్వం నుంచి మా తండ్రి తామ్రపత్రం అందుకున్నారు. దాన్ని ఇప్పటికీ అపరూపంగా దాచుకున్నాం.

- కొప్పల రామకృష్ణారెడ్డి, రైతు, అగడూరు

పోలీసులకు చిక్కినా..



బాల్యంలోనే ఉద్యమబాట పట్టా. గాంధీజీ ప్రసంగం వినడానికి ఎంతదూరమైనా వెళ్లేవాడ్ని. అనంతపురం జిల్లాలో మహాత్మాగాంధీ పర్యటించారు. అప్పుడు మా స్వగ్రామం పార్నపల్లె నుంచి అనంతపురం వరకు నడిచి వెళ్లా. పులివెందులలో గాంధీజీ సమావేశానికి వెళుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆపై మైనర్ అని విడిచి పెట్టారు. అప్పటి స్వాతంత్ర్య సమరయోధులతో కలిసి పలు ఘటనల్లో పాల్గొన్నారు. ఆపై మైనరు అని విడిచిపెట్టారు. స్వాతంత్ర్య సమరంలో నావంతు పాత్ర ఉండటంతో గర్వకారణంగా ఉంది.

- రంగయ్య, స్వాతంత్ర్యసమరయోధుడు,పార్నపల్లె.

ప్రజా ఉద్యమాలకు సన్నద్ధం

బిల్డప్(కడప), న్యూస్‌టుడే: ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించకపోతే భాకమా ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.నారాయణ తెలిపారు. పాతబస్టాండు సమీపంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విస్తృత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత నాలుగేళ్లుగా వరుస కరవు కాటకాలతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయినా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ నామమాత్రంగా ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ విభజన చట్టంలో పొందుపరిచిన ఉక్కు పరిశ్రమ కోసం ఈనెల 20వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నారు. సమావేశంలో నగర కార్యదర్శి రామ్మోహన్, సత్యం శివకుమార్, పాపిరెడ్డి, మనోహర్, సుబ్బమ్మ, కార్మిక, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారాయణ

17న మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయ ముట్టడి

కడప(విద్య), న్యూస్‌టుడే : కార్పొరేషన్, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 17వ తేదీన మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నామని ఫ్యాప్టో నాయకులు జీవీ నారాయణరెడ్డి, లక్ష్మీరాజా, రఘునాథరెడ్డి, వెంకట్రామిరెడ్డి, రామసుబ్బరాజు, నరసింహారెడ్డి, విజయ్‌కుమార్, సుబ్బరాజు, ఇలియాస్‌బాషా, శివార్జున, హిదయతుల్లా, ఇక్బాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్పొరేషన్, మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, మ.2:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్–అంతరంగం (ఉ.10:00, మ.2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా.6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాన్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెన్ డెసెర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్వేర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ **రాధారాస్ బిహారీజీ మందిరం, జుహలా, ముంబాయి,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ **రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణాలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV: **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

Zee తెలుగు: **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: **తడాఖా.**

Star maa: **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **లయన్,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO: ఉదయం: 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్‌టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, మధ్యాహ్నం: 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, సాయంత్రం: 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **రాత్రి:** 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

బొప్పాయి సాగులో మెలకువలు



తక్కువ ఖర్చుతో రెండేళ్ల పాటు దిగుబడి నిచ్చే ఈ పండ్ల తోటల సాగుకు ప్రస్తుతం అనుకూల సమయమని టి.నరసాపురం ఉద్యాన అధికారిణి ఎం.రత్నమాల వివరించారు.

★ ముందుగా బొప్పాయి గింజలను ఎంపిక చేసుకుని పాలిథిన్ సంచులలో పెంచుకోవాలి. చౌడు, రాతి, నీటి నిల్వలు ఉన్న భూములు సాగుకు పనికిరావు. ఇతర నేలల్లో ఎకరాకు వెయ్యి మొక్కలను రెండు మీటర్ల ఎడంతో నాటుకోవాలి. నాటడానికి 15 రోజుల ముందు 40 సెం.మీ. లోతు, వెడల్పు, పొడవు గల గుంతలను తీసుకోవాలి. తీసిన మట్టికి 20 కిలోల పశువుల ఎరువు, కిలో వేపపిండి, 20 గ్రాముల అజోస్పిరిల్లమ్, 20 గ్రాముల ఫాస్ఫోబ్యాక్టీరియాలను వేసి కలిపి గుంత నింపాలి. 40 నుంచి 60 రోజుల వయసున్న 15 సెం.మీ. పొడవున్న మొక్కలను సాయంత్రం పూట నాటుకోవాలి.

మేలైన రకాలు

పూసా జెయింట్: ఈ రకానికి చెందిన పండు ఆకర్షణీయంగా ఉండి, పెద్ద సైజులో దృఢంగా ఉంటుంది. గాలివానలకు తట్టుకుంటాయి. కూరలకు ఉపయోగపడతాయి.

రెడ్‌లేడీ: ఇది తైవాన్ రకం. పండ్లు ఆకర్షణీయంగా, పెద్దవిగా ఉండి నారింజ రంగు గుజ్జు కలిగి తియ్యగా ఉండటంతో పాటు నిల్వ ఉంటాయి. దూర ప్రాంత రవాణాకు అనుకూలం. తెగుళ్లను తట్టుకోలేదు.

సన్‌రైజ్ సోలో: నారింజ రంగు గుజ్జు కలిగి దిగుబడి బాగుంటుంది.

నీటి యాజమాన్యం: మొక్క దగ్గర నీరు నిల్వకుండా చూడాలి. బిందు సేద్యం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు. చిన్న మొక్కలకు రోజుకు రెండు లీటర్లు, పెద్ద మొక్కలకు కాలానుగుణంగా రోజుకు 20 నుంచి 25 లీటర్ల నీటిని అందించాలి.

ఆకుముడత తెగులు: ఇది వైరస్ వలన వస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు ముడుచుకుని, కాయలు సహజ ఆకారం కోల్పోయి వంకరగా కాస్తాయి. కాయలు పక్వానికి రావు. దీని నివారణకు లీటరు నీటికి ఎసిఫేట్ 1.5 గ్రాములు కలిపి పిచికారి చేయాలి.

పాలసేకరణ: ఔషధాలకు ఉపయోగించే బొప్పాయి పాలను తీసేందుకు 70 నుంచి 90 రోజుల వయసు గల కాయకు పొడవునా నాలుగు వైపులా మూడు మి.మీ. లోతు ఉండేలా పదునైన వెదురు పుల్లతో గాటు పెట్టాలి. ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల లోపు అలా చేయాలి. పాలను కొబ్బరి చిప్పలో లేదా అల్యూమినియం పాత్రలో సేకరించాలి. జులై, ఆగస్టు నెలలో పాల ఉత్పత్తి అధికంగా ఉంటుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం.

పుదీన సాగుకు సూచనలు

పుదీనా తైలం ఉత్పత్తిలో మన దేశం అగ్రస్థానంలో ఉంది. పుదీనాలో నాలుగు రకాలు ఉన్నాయి. అవి జపనీస్ పుదీనా, స్పియర్ పుదీనా, పిప్పర్‌మెంట్ పుదీనా, బర్గామెట్ పుదీనా. మన దేశంలో జపాన్ పుదీనాకు మంచి గిరాకి ఉంది. దీని తైలాన్ని సుగంధ పరిమళాలు, పాన్ మసాలా, దగ్గు, జలుబు, నొప్పులను తగ్గించే ఔషధాల తయారిలో వినియోగిస్తారని, ఈ పంట సాగు వివరాలను వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్ తెలిపారు.

★ పుదీనా ఉష్ణ వాతావరణంలో బాగ పెరుగుతుంది. చలి, మంచు ప్రాంతాలు అనుకూలించవు. ఎర్రనేలలు, నల్ల నేలలు అనుకూలం. ఉదజని సూచిక 6.0 నుంచి 7.5 ఉన్న భూములు అనుకూలం.

★ దీనిని వేర్ల ద్వారా, కాండపు ముక్కల ద్వారా వ్యాప్తి చేస్తారు. ఎకరానికి 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం. తీగ ముక్కలను 45 సెం.మీ. దూరంలో, వరుసలలో నాటుకొని మట్టితో కప్పాలి. ఇవి చిగుర్లు తొడిగి తీగలు సాగుతాయి.

రకాలు: శివాలిక్, హిమాలయ, కోసిమైయసక్షమ్ అనే రకాలు జపాన్ పుదీనాలో ముఖ్యమైనవి..

ఎరువులు: అఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేసుకోవాలి. నత్రజనిని 3 దఫాలుగా అనగా అఖరి దుక్కిలో సగం, 40 రోజులు, 80 రోజులకు మిగతా నత్రజని ఎరువు వేసుకోవాలి.

★ ప్రతి 7-10 రోజులకు తప్పనిసరిగా నీరు పెట్టాలి. పంటకాలంలో కనీసం 15 తడులు ఇవ్వాలి.

★ నాటిన తర్వాత 120 రోజులకు మొదటిసారిగా, తదుపరి 60-70 రోజులకు కోతలు తీసుకొని నూనెబట్టి ద్వారా తైలాన్ని తీయాలి. కోత తరువాత 4-5 గంటలు నీడలో ఆరబెడితే నాణ్యత బాగుంటుంది. రెండు లేదా మూడు కోతల తర్వాత పైరును తీసేసి మళ్లీ నాటుకోవాలి.

★ ఎకరాకు దిగుబడి 15-20 టన్నులు, తద్వారా 70-75 కిలోల తైలం లభిస్తుంది. ఎకరాకు ఖర్చు రూ.8 వేల నుంచి రూ.10 వేలు (మొదటి సంవత్సరం) నికరాదాయం రూ.15 వేల వరకు ఉంటుంది.

–న్యూస్‌టుడే, హోలహర్వి

'ఆమె'కు అవస్థలు

● మహిళలకు తప్పని ఇక్కట్లు....
● స్వాతంత్య్రం వచ్చి ఏడు దశాబ్దాలైనా పట్టణాల్లో అరకొరగా మూత్రశాలలు



కడపలో ఉన్నది ఒక్క సులభ్ కాంప్లెక్స్.. అది కూడా ఆక్రమణే

ఎన్‌జీవో కాలనీ(కడప), న్యూస్‌టుడే : ప్రజా ప్రజాప్రతినిధులులారా.. ఒక్క సారి ఆలోచించండి.. స్వాతంత్య్రం వచ్చి 70 ఏళ్లు గడిచిపోయాయి. అభివృద్ధి చెందిన దేశం అయిపోయామని నాయకులు చెబుతున్నారు. మరి మహిళకు కనీస గౌరవం.., కనీస వసతులు దక్కడం ఇప్పటికీ కష్టమవుతోంది. భారతదేశంలో స్త్రీ ఔన్నత్యాన్ని గురించి ప్రపంచం మొత్తం మాట్లాడుకుంటుంటే ఇక్కడ మాత్రం 'ఆమె'కి గౌరవం దక్కలేదన్నది వాస్తవం. ఎప్పుడైతే 'ఆమె'ను గౌరవిస్తామో మన దేశాన్ని మనం గౌరవించుకున్నట్టేనని మన పాలకులకు, ప్రజాప్రతినిధులు, అధికారులు తెలుసుకోవాలి.

● జిల్లాలో ఉన్నతాధికారిగా జేసీ శ్వేత ఉన్నారు. మహిళాభివృద్ధి, పిల్లల సంరక్షణాధికారిణిగా మమత.. జిల్లా పౌరసంబంధాల అధికారిణిగా లీలావతి. ● జిల్లా పౌరసరఫరాల అధికారిణిగా విజయరాణి.. ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వహణాధికారిణిగా శ్రీలక్ష్మి.. సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులుగా సరస్వతి.. వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులుగా శ్రీవాణి.. జిల్లా విద్యాధికారిగా శైలజ.. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణిగా మల్లేశ్వరి. ఇలా చెప్పుకొంటూ పోతే ఎంతో మంది జిల్లా మహిళా అధికారులుగా కీలక పాత్ర పోషిస్తున్నారు. అన్నీ తెలిసిన వారు కూడా 'ఆమె' సమస్యను పట్టించుకోవడం లేదు. జిల్లాలోని పట్టణాల్లో మూత్రశాలలు లేవు. వెతలు చెప్పుకోలేక.. బయటకు వెళ్లలేక 'ఇంటి'కెళ్లే వరకు ఊపిరిబిగబట్టుకుంటున్నారు. ఇది అనారోగ్యాలకు దారి తీస్తోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వచ్ఛ భారత్ కోసం వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం జిల్లాకు విడుదల చేసిన కొన్ని లక్షల ఉచిత మరుగుదొడ్లు ఏమయ్యాయాని అడుగుతున్నారు 'ఆమె'.

● జిల్లాలో ప్రస్తుతం 31 లక్షల మందికి పైగా జనాభా ఉన్నారు. ఇందులో 15.5 లక్షల మందికి పైగా మహిళలు ఉన్నారు. గ్రామాల నుంచి మహిళలు ఉద్యోగం.. వ్యాపారం.. కొనుగోళ్లు.. విక్రయాలు ఇలా వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వస్తున్నారు. జిల్లా కేంద్రమైన కడపకు రోజుకు దాదాపు 13 వేల మంది మహిళలు, ప్రొద్దుటూరుకు 8 వేల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో, రైల్లో, ఆటోల్లో పయాణిస్తున్నారు. వీరంతా ఒకటికి, రెండుకు ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు. బస్టాండుల్లో ఉన్నవి అధ్వానంగా, అపరిశుభ్రంగా ఉన్నాయి. అక్కడా అధిక వసూళ్లే. సులభ్ కాంప్లెక్స్ కడపలో అక్కడక్కడ కనిపిస్తున్నా.. మిగిలన పట్టణాల్లో ఎక్కడా కనిపించడం లేదు. రద్దీ ప్రాంతాల్లో మూత్రశాలలు కూడా లేవు. గంటల తరబడి మహిళలు ఊపిరి బిగపట్టాల్సిందే.

● జిల్లా కేంద్రమైన కడపలో సోమ, శనివారాల్లో జనాల రద్దీ అధికంగా ఉంటుంది. ఆదివారం మినహాయించి మిగతా అన్ని రోజుల్లో మహిళల తాకిడి ఎక్కువగా ఉంటుంది. వీరంతా ఎక్కువ మొత్తం పాత బస్టాండు, వైవీ స్ట్రీట్, కొత్త కలెక్టరేట్ కేంద్రంగా రాకపోకలు సాగిస్తుంటారు.

● బస్సులు, ఆటోల్లో దిగగానే వైవీ స్ట్రీట్, కొత్త కలెక్టరేట్, మార్కెట్, రిమ్స్ ప్రాంతాలకు వెళ్తుంటారు. ఆయా ప్రాంతాల్లో ఎక్కడా సులభ కాంప్లెక్స్‌లు లేవు.



● కేవలం రిమ్స్‌లో మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయి. వీటి పరిశుభ్రత అధ్వానంగా తయారయ్యాయి. అక్కడికి వచ్చే రోగులు, రోగి బంధువులు నానా తంటాలు పడాల్సి వస్తోంది.

● రిమ్స్ నుంచి వైవీ స్ట్రీట్, కొత్త బస్టాండ్ వరకు వెళ్లే మార్గంలో ఎక్కడా కూడా సులభ్ కాంప్లెక్స్‌లు లేవు.

● అతి ముఖ్యమైన కొత్త కలెక్టరేట్, నగరపాలక సంస్థల వద్దనే మూత్రశాలలు లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.

● చివరికి మనస్సు ప్రశాంతత కోసం పార్కులకు, సినిమాలకు, శిల్పారామంకు వెళ్లాలన్నా ఇబ్బందే. సులభ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

● ప్రొద్దుటూరులో మహిళలు 129,501 మంది ఉన్నారు. జిల్లాలోనే ప్రధానమైన వాణిజ్య పట్టణం. ఇక్కడ ప్రసిద్ధిగాంచిన వస్త్ర దుకాణాలు, బంగారు షాపులు ఉండటంతో ఇక్కడికి వేలాది మంది మహిళలు వస్తుంటారు. ప్రస్తుం కేవలం పట్టణంలో ఎక్కడా చూసినా ఆ సదుపాయం కనిపించదు. పట్టణానికి వచ్చే మహిళలు తప్పనిసరి పరిస్థితిల్లో నిర్జన ప్రదేశాలకు వెళ్లక తప్పట్లేదు.

● రాజంపేటలోనూ మహిళలు 54 వేల మంది ఉన్నారు. రాజంపేటలో బస్టాండు, రైల్వే స్టేషన్ సమీపంలో మాత్రమే సులభ్ కాంప్లెక్స్‌లు ఉన్నాయి. పాతబస్టాండ్ సమీప ప్రాంతాలు, బ్యాంకుల సమీపంలో ఎక్కడా మూత్రశాలలు లేవు.

● మైదుకూరులో మహిళలు 40,182 మంది ఉన్నారు. ఉన్న మరుగు దొడ్డి ఘోరంగా ఉంది, దీని నిర్వహణ శూన్యం. మైదుకూరులో మరెక్కడా సులభ్ కాంప్లెక్స్ లేదు.

వ్యాధులు వచ్చే అవకాశాలు

మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకోవటం వల్ల మహిళల్లో ఇన్‌ఫెక్షన్ సమస్య వస్తుంది. ఆ వెంటనే చలి, జ్వరం రావటంతో పాటు కిడ్నీలపై ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కొందరిలో ఎక్కువసేపు మూత్రం నిలుపుకుంటే నరాలు సన్నగిల్లిపోతాయి. దీని ప్రభావంతో దానంతట అదే మూత్రం బయటకు వచ్చే అవకాశాలుంటాయి. గంటల తరబడి ఆపితే తీవ్ర దుష్పరిణామాలు ఉంటాయి.

- డా.గిరిధర్, యూరాలజిస్టు

బృహత్తర ప్రణాళికతో చేపడ్తాం..

జిల్లాలో మహిళల పరిస్థితి దారుణంగా ఉంది. ఉన్న కొద్ది మరుగుదొడ్లలో నిర్వహణ లోపం ఉంది. ఇంతకుముందు నేను చేసిన తూర్పుగోదావరి జిల్లాలో ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అప్పుడు నేను ఒక మిషన్ కింద కొన్ని కార్యక్రమాలు చేపట్టి కొంత వరకు ఇలాటి పరిస్థితిని రూపు మాపాను. స్వచ్ఛ భారత్ నిధులు ఈ అవసరాల కోసం వినియోగిస్తాం. మహిళల అవసరాల కోసం త్వరలోనే ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్నాం.

- బాబూరావు, కలెక్టరు

శ్రీవరి సాగుతో అధిక దిగుబడులు



శ్రీవరి పద్ధతిలో సాగు చేయిస్తున్న ఆత్మ అధికారులు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: శ్రీవరి పద్ధతితో అధిక దిగుబడులు సాధించవచ్చని ఆత్మ బీటీఎం సునీల్ తెలిపారు. సోమవారం మండలంలోని ఇప్పపెంట గ్రామంలో శ్రీవరి పద్ధతిలో వరిసాగును చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీవరి పద్ధతిలో నీటి వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు నాణ్యత గల దిగుబడులు వస్తాయన్నారు. మూడు మొక్కలు నాటితే సుమారు 55 నుంచి 60 పిలకలు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఏఈవో కవిత, సీపీ నీలకంఠ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందాలి



చిత్రలేఖన పోటీలను పరిశీలిస్తున్న కల్చరల్ కో ఆర్డినేటర్ బ్రహ్మానందయ్య

వేంపల్లె, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందాలని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ భగవన్నారాయణ అన్నారు. హెల్పింగ్‌హ్యాండ్స్ ఆధ్వర్యంలో సోమవారం ట్రిపుల్ ఐటీ విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో స్వాతంత్య్ర సమరంలో పాల్గొన్న అమరవీరులను స్మరిస్తూ వారి స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పరిపాలన అధికారి డాక్టర్ అమరేంద్రకుమార్, అకడమిక్ డీన్ కొండారెడ్డి, ఎఫ్‌వో భానుకిరణ్, కల్చరల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.ఎన్.బ్రహ్మానందయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం కాకూడదు ప్రమాదం





ప్రయాణికులను చేరవేసే ఆటోలో సరకుల రవాణా.. ఆటోలో కిక్కిరిసిన ప్రయాణికులు



సరకుల రవాణా ఆటోలో కిక్కిరిసిన ప్రయాణికులు

ప్రాణాపాయం నుంచి గట్టెక్కించే వైద్యుడు దేవుడితో సమానం. రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టే అధికారులు అంతకంటే ఎక్కువనే చెప్పవచ్చు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగిన సమయంలో అధికారుల హడావుడి తప్ప తర్వాత మరచిపోతున్నారు. వాహన తనిఖీలు చేపడుతూ, జరిమానా వడ్డిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులను చేరవేసే వాహనాలను కట్టడి చేయలేక పోతున్నారు. మైదుకూరు ప్రాంతంలో ప్రయాణికులను చేరవేసే ఆటోల్లో సరకులు, వస్తువులు రవాణా చేయడం, సరకులు, వస్తువులు రవాణా చేసే ఆటోలలో ప్రయాణికులను చేరవేయడం కనిపిస్తోంది. సామర్థ్యానికి మంచి ప్రయాణికులను తీసుకెళుతున్నారు. ఆటోలో డ్రైవర్‌కు ఇరువైపులా ప్రయాణికులు కూర్చుంటున్నారు. డ్రైవింగ్ చేయడం కష్టమవుతుందనే విషయం తెలిసినా నిర్లక్ష్యం చేస్తున్నారు. రహదారులు అధ్వానంగా ఉన్నా ఆటో వెనుక వేలాడుతూ ప్రయాణిస్తున్నారు. వాహనదారులు, ప్రయాణికుల్లో చైతన్యం వస్తేనే మార్పు సాధ్యం.

-మైదుకూరు, న్యూస్‌టుడే

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

ప్రతిభ

‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ నినాదం ఎవరిది?

కరెంట్ అఫైర్స్

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా ‘నావిక్’ సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యాటక వీసాలను మంజూరు చేస్తారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు ‘సమృద్ధి’ అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100



4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!




పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!

బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝూన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝూన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయిల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.


చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.



ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు
– గాంధీజీ



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!




వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరి పేట





చిలిపి ప్రశ్న

నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం


ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?



బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.



జవాబులు: బొమ్మల్లో ఏముంది:1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn దాగిన సందేశం: INDEPENDENCE DAY చిలిపిప్రశ్న: కలిపి రాసినప్పుడు! ఏమిటిది: Get up and go

కుందూనదిలో నీటి ప్రవాహం

చాపాడు, న్యూస్‌టుడే : జిల్లాలో ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా కుందూనదిలో నీటి ప్రవాహం కనిపిస్తోంది. రాజోలి ఎగువ ప్రాంతం నుంచి చాపాడుకు వచ్చే సరికి మూడు రోజులుపట్టింది. సోమవారం సీతారామపురం కుందూనదిలో నీరు ప్రవహించడంతో స్థానిక రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. నదీ పరివాహక ప్రాంతంలో పసుపు పంటలు, నారుకయ్యలు సాగుచేసిన సీతారామపురం, అల్లాడుపల్లె, గురువలూరు, చాపాడు రైతులు నదిలో నీరు ఇంకిపోవడంతో ఇబ్బందులుపడ్డారు. ఫిల్టరు బోర్లు వేసుకోవడం, నదిలో యంత్రాలతో గుంతలు తవ్వి సాగునీటిని అందిస్తూ వచ్చారు. ప్రస్తుతం నీరు ప్రవహించడంతో వారి ముఖంలో ఆనందం కనిపిస్తోంది.



కుందూనదిలో ప్రవహిస్తున్న నీరు

ఖైదీల విడుదల లేనట్లే

కడప (నేరవార్తలు), న్యూస్‌టుడే : దేశ పండగల రోజున సత్ప్రవర్తన కలిగి అర్హతలున్న జీవిత ఖైదీలను విడుదల చేయడం ఆనవాయితీ. ఈసారి స్వాతంత్ర్య దినోత్సవానికి ఖైదీల విడుదల లేనట్లేనని తెలుస్తోంది. ఒక వేళ ఉంటే ఒక రోజు ముందు ప్రకటిస్తారు. సోమవారం వరకూ ఆ ఊసే లేదు. చివరిసారిగా 2016 జనవరి 26న రాష్ట్రవ్యాప్తంగా అర్హతలున్న జీవిత ఖైదీలను విడుదల చేశారు. ఆ సమయంలో కడపలో సుమారు 40 మంది ఖైదీలను విడుదల చేశారు. ఈసారి మాత్రం ఖైదీలకు నిరాశే మిగిలింది. విడుదలకు అర్హతలున్న ఖైదీలున్నారు. ప్రభుత్వం ఆ మాట గురించి ఇప్పటి వరకు ఎక్కడా ప్రస్తావించలేదు. ఈసారి జీవో వస్తుందని ఖైదీలు ఎదురు చూశారు. జీవో రాకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. బహుశా 2018 జనవరి 26న విడుదల చేసే అవకాశాలున్నట్లు జైలు అధికారులు అభిప్రాయపడుతున్నారు.

22న ఐఏబీ సమావేశం

లింగాల, న్యూస్‌టుడే : తుంగభద్ర జలాశయంలో ఆశించిన మేర నీటి నిల్వలు లేకపోవడంతో ఈ సీజనులో సాగునీరు ఇచ్చే పరిస్థితులు లేవు. కడప, అనంతపురం జిల్లాల పరిధిలో 60 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. నీటిరాకపై పులివెందుల బ్రాంచి కెనాల్ (పీబీసీ) ఆయకట్టు రైతుల్లో ఆందోళన నెలకొంది. తుంగభద్ర జలాశయ సామర్థ్యం 100 టీఎంసీలు కాగా ఇప్పటివరకు జలాశయంలోకి 48.43 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయి. ఈ లెక్కన హెచ్చెల్సీ వాటా 7.264 టీఎంసీలు కేటాయించే అవకాశం ఉంది. ఈ నీటిని కూడా కేవలం తాగునీటి అవసరాలకు ఉపయోగించాలన్న నిర్ణయానికి అధికారులు వచ్చారు. తుంగభద్ర జలాశయం వద్ద వెయ్యి క్యూసెక్కులు విడుదల చేస్తే మన సరిహద్దుల వరకు చేరేసరికి 600 క్యూసెక్కులు చేరుతాయి. తుంగభద్ర బోర్డు మాత్రం వెయ్యి క్యూసెక్కులను లెక్క కడుతుంది. తద్వారా మనం చాలా నష్టపోవాల్సి వస్తోంది.

గత సీజనులో జులై 31న అనంతపురంలో నీటి పారుదల సలహా సంఘం సమావేశం నిర్వహించి ఆగస్టు 19న తుంపెర వద్ద పెంచికల బసిరెడ్డి జలాశయం (పీబీఆర్)కు నీటిని విడుదల చేశారు. పీబీఆర్‌కి 21వ తేదీనాటికి తుంగభద్ర జలాలు చేరాయి. ఈ సీజనులో పీబీఆర్‌లో జలాలు అడుగంటి కడప, అనంతపురం జిల్లాల పరిధిలోని దాదాపు 8 లక్షల జనాభాకు తాగునీరు అందని పరిస్థితులు తలెత్తాయి. జలసంక్షోభం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఈ సీజనులో 22 రోజులు ఆలస్యంగా ఈనెల 22న అనంతపురంలో నీటిపారుదల సలహా సంఘం సమావేశం కానుంది. తుంగభద్ర జలాశయంలో నీటి నిల్వలు లేకపోవడంతో హెచ్చెల్సీ వాటాను ఏవిధంగా తీసుకోవాలన్న నిర్ణయాన్ని ఆ సమావేశంలో నిర్ణయిస్తారు. అనంతపురం సమావేశానికి ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపుతున్నామని హెచ్చెల్సీ ఎస్ఈ శేషగిరిరావు తెలిపారు.



అడుగంటిన పెంచికల బసిరెడ్డి జలాశయం

ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు అవార్డులు

కడప(విద్య), న్యూస్‌టుడే : నవసమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ సేవలకు గుర్తింపు ఇవ్వాలనే సంకల్పంతో అపుస్మా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులకు అవార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లు అపుస్మా జిల్లా అధ్యక్షుడు ఎంవీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక అపుస్మా జిల్లా కార్యాలయంలో నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంవీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం ప్రతి ప్రైవేటు పాఠశాల నుంచి బీఈడీ, డైట్ అర్హత కలిగి, 9 సంవత్సరాలు అనుభవం ఉన్న ఒకరిని ఎంపిక చేసి కన్వీనర్‌కు పంపాలన్నారు. ఈ అవార్డుల కార్యక్రమానికి కన్వీనర్‌గా సిటీ జనరల్ సెక్రటరీ రమణారెడ్డిని నియమించామన్నారు. కార్యక్రమంలో అపుస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగయ్య, నాయకులు రమేష్‌రెడ్డి, రమణారెడ్డి, సుబ్బయ్య, మెసక్‌బాబు, లలితాబాయి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అపుస్మా జిల్లా అధ్యక్షుడు ఎంవీ రామచంద్రారెడ్డి

ట్రాక్టర్ ట్రిల్లర్ కింద పడి విద్యార్థి మృతి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : మండల పరిధిలోని ఇప్పపెంట పంచాయతీ పెద్ద కాంపల్లె గ్రామంలో సోమవారం సాయంత్రం నాగేంద్రప్రసాద్ (13) అనే విద్యార్థి ట్రాక్టర్ ట్రిల్లర్ కింద పడి మృతి చెందాడు. పెద్దకాంపల్లెకు చెందిన గంగయ్య, లక్ష్మీదేవి కుమారుడు నాగేంద్రప్రసాద్. మండలంలోని జె.కొత్తపల్లె ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నారు. సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాలకు సెలవు ఇవ్వడంతో పొలం వద్దకు వెళ్లారు. దుక్కి చేస్తున్న ట్రాక్టరు పైకి ఎక్కి కూర్చున్నారు. ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మీద నుంచి ట్రిల్లర్ కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకుని విగతజీవిగా పడున్న కొడుకును చూసి బోరున విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





మృతి చెందిన విద్యార్థి నాగేంద్రప్రసాద్.. రోదిస్తున్న తల్లిదండ్రులు

ఆటో బోల్తా.. ఎనిమిది మందికి గాయాలు

వీరబల్లి, న్యూస్‌టుడే : మండలంలోని వీరబల్లి-వంగిమళ్ల మార్గంలోని దుగనపల్లి వద్ద సోమవారం సాయంత్రం ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది గాయపడ్డారు. వంగిమళ్ల నుంచి రామాపురం వెళుతున్న ఆటో దుగనపల్లి వద్దకు రాగానే అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలో పడిపోయింది. అందులో గంగనేరు, వంగిమళ్ల, పెద్దహరిజనవాడ, కడపకు చెందిన 12 మంది ప్రయాణిస్తున్నారు. ప్రమాదంలో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. వారిలో వంగిమళ్ల పెద్దహరిజనవాడకు చెందిన ఖాదరయ్య, ఖాదర్‌వలి తీవ్రంగా గాయపడ్డారు. వారిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఏఎస్సైలు రాజగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. శస్త్రచికిత్స నిమిత్తం ఇద్దరిని తిరుపతికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.



తీవ్రంగా గాయపడిన ఖాదరయ్య



బోల్తా పడ్డ ఆటో

వర్షం కోసం సహస్రఘటాభిషేకం

చాపాడు, న్యూస్‌టుడే : చాపాడు మండలంలోని అల్లాడుపల్లె వీరభద్రస్వామి ఆలయంలో వర్షం కోసం సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. సోమవారం ఆలయంలోని కేదారేశ్వరస్వామి విగ్రహానికి 1001 కుండలతో నీటి పోసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ గోసుల వీరారెడ్డి, ఈవో రమణారెడ్డి, కమిటీ సభ్యులు నీటి కుండలతో గుడిచుట్టూ ప్రదర్శన చేశారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారికి నీటితో అభిషేకం చేశారు. అనంతరం హోమం నిర్వహించారు.



నీటి కుండలతో ఆలయం చుట్టూ తిరుగుతున్న ఛైర్మన్, ఈవో, భక్తులు

వ్యవసాయశాఖలో ప్రశంసాపత్రాలకు ఎంపిక

కడప(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లా వ్యవసాయశాఖలో ఉత్తమ సేవలందించారని ఆగస్టు 15వ తేదీన పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో కొందరికి ప్రశంసా పత్రాలను అందజేయనున్నారు. వారిలో జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేసే ఏవో ప్రభాకర్‌రెడ్డి, ప్రొద్దుటూరులో ఆత్మ బీటీఎంగా పనిచేస్తున్న చెన్నకేశవులు, రాయచోటి ఎంపీఈవో మన్సూర్ అహ్మద్, సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్న రామాపురం మండలం చిట్టూరు రైతు లోకేశ్వరరెడ్డిలను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.

ప్రభుత్వం నిలువునా మోసం చేస్తోంది

సీపీఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: అర్హులైన వారందరికీ ఇళ్లు, ఇంటి స్థలం మంజూరు చేస్తామని చెప్పిన తెదేపా ప్రభుత్వం ప్రజలను నిలువునా మాటలతో, వాగ్దానాలతో మోసం చేస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య ఆరోపించారు. స్థానిక ఎన్జీవో హోంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుంచి అర్హులు పొందాలంటే జన్మభూమి కమిటీల పేరుతో నిజమైన లబ్ధిదారులకు దక్కకుండా రాజకీయ పైరవీ కారులకు పెద్ద పీట వేస్తోందని ఆరోపించారు. ఈనెల 17న జిల్లా వ్యాప్తంగా చేపట్టే ఆందోళనలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిజాలు చెప్పితే ప్రజలు ఆశ్చర్యానికిగురికావాలిగాని అబద్ధాలు చెబితే ఆశ్చర్యం ఎందుకని ఆయన చెప్పిన అబద్ధాన్ని పదేపదే చెబుతుంటారని ఎద్దేవా చేశారు. మూడున్నర పరిపాలన కాలంలో 60 గజాల స్థలం కూడా ఇవ్వలేదన్నారు. ఒక్క ఇంటికి కూడా పట్టా ఇవ్వకపోయారని, పైగా ఇళ్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పెట్టిన పథకం పూర్తిగా ఎత్తిపోయిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, బ్రాహ్మణ కార్పొరేషన్లు పైరవీకారుల వశమయ్యాయన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఇవ్వకుండా రాజకీయ పైరవీకారులకు పందేరం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడుకు కడప జిల్లా పట్ల తీవ్ర వివక్షత కొనసాగుతున్నందున అక్షర సత్యమన్నారు. ఈ నెల 16న సీపీఐ రాష్ట్ర కరవు బృందం జిల్లాకు వస్తోందన్నారు. 16న కడప, కమలాపురం, ఎర్రగుంట్ల, ముద్దనూరు, తొండూరు, పులివెందుల, వేంపల్లె, చక్రాయపేట, లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాల్లో పరిశీలిస్తుందన్నారు. ఈ పరిశీలనలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి.ఓబులేసు, ఏపీరైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర నాయకత్వం పరిశీలనకు వస్తుందన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు పులి కృష్ణమూర్తి, ఏరియా కార్యదర్శి ఎం.విశ్వనాథ్, కార్యవర్గ సభ్యుడు జక్కుల వెంకటేష్, పసుపులేటి కోటేశ్వరరావు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య

దివ్యదర్శనం యాత్ర ప్రారంభం

చెన్నూరు, న్యూస్‌టుడే : నిరుపేదలు పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు ప్రభుత్వం ప్రారంభించిన దివ్యదర్శనం యాత్ర సోమవారం చెన్నూరులో ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు చెన్నూరులోని శ్రీకోట్లస్వామి ఆలయానికి చేరుకున్నారు. జిల్లా దేవాదాయశాఖ కమిషనర్ శంకర్ బాలాజీ వారికి నియమ నిబంధనల గురించి వివరించారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించేందుకు దేవదాయ ధర్మాదాయశాఖ దివ్యదర్శనం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఇప్పటికే జిల్లాలోని 22 మండలాల నుంచి 4,400 మందిని ఇలా పంపామన్నారు. ప్రతి మండలం నుంచి 200 మందిని నాలుగు బస్సుల్లో పంపుతున్నట్లు చెప్పారు. మహానంది, శ్రీశైలం, త్రిపురాంతకం, విజయవాడ, సింగరాయకొండ, పెద్దకాకాని, తిరుమల, తిరువానూరు తదితర పుణ్యక్షేత్రాలను నాలుగు రోజులు సందర్శిస్తారని పేర్కొన్నారు. తహసీల్దారు సత్యానందం, కార్యనిర్వహణ అధికారులు సురేష్‌కుమార్‌రెడ్డి, శంకర్‌నాయక్, కె.సి.నీటి సంఘం అధ్యక్షుడు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





జెండా ఊపి దివ్యదర్శనం యాత్రను ప్రారంభిస్తున్న జిల్లా దేవాదాయశాఖ కమిషనర్ శంకర్‌బాలాజీ.. ప్రార్థన చేస్తున్న యాత్రికులు





కడప విజయదుర్గా కాలనీలో కృష్ణుడి వేషధారణలో ఉట్టికొడుతున్న చిన్నారి... ఉత్సాహంగా పాల్గొన్న బాలలు.. కడప ద్వారకానగర్ శ్రీకృష్ణాలయం వద్ద ఉట్టి ఉత్సవంలో పాల్గొన్న స్థానికులు

కమనీయంగా శ్రీకృష్ణ జన్మాష్టమి





ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు.. శ్రీకృష్ణాలయంలో సామూహిక హోమాలు... గోపిక శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు

మైదుకూరు రోడ్డు (ప్రొద్దుటూరు) న్యూస్‌టుడే: శ్రావణ మాసం బహుళ అష్టమి శ్రీకృష్ణుని జన్మాష్టమి మహోత్సవం పురస్కరించుకుని స్థానిక శ్రీకృష్ణాలయంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. యాదవ సేవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నుంచి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం ఉట్టికొట్టు కార్యక్రమం, ఆపై పట్టణోత్సవం నిర్వహిస్తామని కృష్ణాలయ యాదవ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బాల సుబ్బరాయుడు తెలిపారు.

జెండా పండగకు మైదానం ముస్తాబు




సాధన చేస్తున్న ఏఆర్ పోలీసులు.. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప పోలీసు మైదానం మంగళవారం జరిగే 71వ స్వతంత్రదినోత్సవ వేడుకలకు ముస్తాబైంది. మైదానాన్ని రంగు పేపర్లతో అందంగా తీర్చిదిద్దారు. వేదికను పూలతో చక్కగా అలంకరించారు. మైదానంలో పెద్ద పెద్ద జెండాలు ఏర్పాటు చేశారు. వేడుకలను తిలకించేందుకు వచ్చే ప్రజలకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. మైదానాన్ని ముగ్గులతో అందంగా తయారు చేశారు. వీఐపీలు, రాజకీయ నాయకులు, జిల్లా అధికారుల కోసం ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేసి కుర్చీలను వేశారు. ఇన్‌ఛార్జి మంత్రి సోమిరెడ్డి రానున్నారు. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు

పోలీసులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కవాతు సాధన చేశారు. ఆస్తుల పంపిణీ కోసం స్టాల్స్ ఏర్పాటు చేశారు. వివిధ శాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శిస్తారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, ముఖ్య అతిథి ప్రసంగం, పోలీసుల కవాతు తదితర కార్యక్రమాలుంటాయి. కవాతు సాధనను ఎస్పీ బాబూజీ పరిశీలించారు. కడప ఆర్డీవో చిన్నరాముడు, ఏఆర్ అదనపు ఎస్పీ రుషికేశవరెడ్డి, ఏఆర్ డీఎస్పీ మురళీధర్, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, ఆర్ఐ చంద్రశేఖర్లు ఏర్పాట్లను పరిశీలించారు.

మురిసిన భారీ జాతీయజెండా



70 మీటర్ల పొడవైన జాతీయజెండాతో విద్యార్థులు



జాతీయ జెండాపై స్టిక్కర్లతో గాంధీ రూపం

పులివెందుల, న్యూస్‌టుడే: స్థానిక కడప రోడ్డు మార్గంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఆకట్టుకునే రీతిలో తయారుచేసిన 70 మీటర్ల పొడవైన జాతీయజెండా వారి దేశభక్తికి ప్రతీకగా నిలిచింది. ఉపాధ్యాయుడు ఆనంద్ ఈ జెండాపై లక్ష స్టిక్కర్ల(మహిళలు నుదుట పెట్టుకునే బొట్టుబిళ్లల)తో వేసిన గాంధీ నమూనా ఆకర్షణీయంగా ఉంది. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ జెండాను కడపలోని పోలీస్ మైదానంలో ప్రదర్శించనున్నట్టు పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్ర తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం పాఠశాలలో విద్యార్థులు ఈ జెండాను పట్టుకుని పాఠశాల మైదానంలో నమూనా ర్యాలీ నిర్వహించారు.

ఎస్‌బీ మనోహర వర్మకు ఇండియన్ పోలీసు పతకం



కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప నిఘా విభాగం (ఎస్‌బీ)లో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కె.మనోహర్‌వర్మకు రాష్ట్ర ప్రభుత్వం 2017కు ఇండియన్ పోలీసు పతకాన్ని ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా ఈయన ఒక్కరే ఎంపిక కావడం విశేషం. ఆయన మాట్లాడుతూ ఈ పతకం రావడంలో ఉన్నతాధికారుల ప్రోత్సాహం కూడా ఉందన్నారు. పోలీసు శాఖ క్రమశిక్షణకు మారు పేరు. 1993 నుంచి పోలీసు శాఖలో పని చేస్తున్నా. సేవలను గుర్తించిన ఇండియన్ పోలీసు పతకం ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. మరింత బాధ్యత పెంచింది. మున్ముందు మరిన్ని సేవలందిస్తానని అన్నారు. 2018 జనవరి 26 లేదా ఆగస్టు 15న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డును అందుకుంటారు.

ఆయన గురించి.. : కడప జిల్లా రాజంపేట మండలం మునక్కాయపల్లెకు చెందిన శ్రీరామరాజు, సావిత్రమ్మలకు ఐదుగురు సంతానం. వారిలో ముగ్గురు పోలీసులే. మొదటి అన్న చంద్రమోహన్ శర్మ కడప తాలూకా స్టేషన్‌లో ఏఎస్సై, రెండో వ్యక్తి విజయభాస్కర్ వర్మ అనంతపురంలో ఆర్ఎస్సై. మనోహర్ వర్మ కడప ఎస్‌బీలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మనోహర్ వర్మకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. వర్మ 1 నుంచి 7వ తరగతి వరకు మునక్కాయపల్లెలో చదివారు. 8 నుంచి డిగ్రీ వరకు రాజంపేటలో చదివారు. 1993లో పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. దువ్వూరు, మైదుకూరు, సీకే.దిన్నె, పులివెందుల, కడపలో పనిచేశారు. 2013లో హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించింది.